ఛురక

పొగచూరిన బతుకుల్లో
పొడిచే పొద్దుపొడుపు
అవుతుందని ఓటువేస్తే
అంతా ఇక దిగతుడుపు.
ఎవరు గెలిచినదేమున్నది
ఏకు మేకులైపోతరు
అవినీతి దందాలకు
అంతా బాసులైపోతరు

-వేల్పుల
నారాయణ



# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్:బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ ఆదివారం 14-4-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :30 సంచిక:193 పేజీలు:6 వెల: రూ.1/-


## హైదరాబాద్ నగరంలో ఘోర రోడ్డు ప్రమాదం.. ఇద్దరు మృతి

హైదరాబాద్ ఏప్రిల్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : హైదరాబాద్ నగరంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వనస్థలిపురం పోలీసు స్టేషన్ పరిధిలోని గుర్రంగూడ ఎక్స్ రోడ్డు వద్ద వేగంగా వచ్చిన ఓ కారు అదుపుతప్పింది. దీంతో ఆగి ఉన్న కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు తేల్చారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిజెపి నేత జలంధర్ రెడ్డి



మహబూబ్‌నగర్, ఏప్రిల్ 13:మక్తల్ నియోజకవర్గానికి చెందిన బిజెపి నాయకులు మాదిరెడ్డి జలంధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన ఆయన ఇవాళ కొద్ది సేపటి క్రితం మాజీ ఎంపీ ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మహబూబ్నగర్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డిల ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి నివాసంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పి ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు .పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ముఖ్యమంత్రి సూచించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన మాదిరెడ్డి జలంధర్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో మక్తల్ అసెంబ్లీ స్థానానికి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి మూడవ స్థానంలో నిలిచారు .ఆయన ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరారు.

## ఇరాన్ బెదిరింపు నేపథ్యంలో.. హై అలర్ట్‌లో ఇజ్రాయిల్

గాజా ఏప్రిల్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఇజ్రాయిల్ పై ఏ క్షణమైనా ఇరాన్ అటాక్ చేస్తుందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వెల్లడించిన విషయం తెలిసిందే. ఏప్రిల్ ఒకటో తేదీన డమస్కస్‌లో జరిగిన ఓ దాడి కేసులో ఆగ్రహంతో ఉన్న ఇరాన్.. దానికి ప్రతీకారంగా ఇజ్రాయిల్‌పై అటాక్ చేయాలన్న దీక్షతో ఉన్నది. శుక్రవారం ఎటువంటి దాడి జరగపోయినా. ఇజ్రాయిల్ రక్షణ దళాలు మాత్రం హై అలర్ట్‌లో ఉన్నాయి. కొన్ని చోట్ల యాంటీ మిస్సైల్ మొబైల్ లాంచర్లను అప్రమత్తం చేశారు. ఇరాన్ దాడుల్ని తిప్పికొట్టేందుకు ఇజ్రాయిల్ దళాలు కంటి మీద కునుకు లేకుండా జాగ్రత్తగా ఉన్నాయి. లెబనాన్‌లో ఉన్న హిజ్బుల్లా కేంద్రాన్ని శుక్రవారం టార్గెట్ చేసిన ఇజ్రాయిల్ ప్రకటించింది.ఇజ్రాయిల్‌పై ఇరాన్ దాడి చేసే అవకాశాలు ఉన్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో.. లుఫ్తాన్సా విమాన సంస్థ తమ విమానాలను నిలిపివేసింది. ఇరాన్ వైమానిక మార్గాన్ని వాడడం లేదని చెప్పింది. టెహ్రాన్ నుంచి వచ్చి వెళ్లే విమానాలను రద్దు సస్పెండ్ చేసినట్లు లుఫ్తాన్సా ఎయిర్‌లైన్స్ పేర్కొన్నది. ఏప్రిల్ 18వ తేదీ వరకు విమానాల రాకపోకలు ఉండదని, ఇరానియన్ ఎయిర్ స్పేస్‌ను కూడా వాడడం లేదని లుఫ్తాన్సా చెప్పింది.

## ఉగ్రవాదులు ఎటువంటి రూల్స్ లేకుండా వ్యవహరిస్తుంటారు

### -మనం కూడా రూల్స్ పాటించాల్సిన అవసరం లేదు- కేంద్ర మంత్రి ఎస్ జైశంకర్

పుణె ఏప్రిల్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: భారత విదేశాంగ విధానంలో 2014 నుంచి మార్పు వచ్చిందని, ఆ రీతిలోనే ఉగ్రవాద అంశాన్ని డీల్ చేసినట్లు కేంద్ర మంత్రి ఎస్ జైశంకర్ తెలిపారు. వై భారత్ మ్యాటర్స్.. ఆపర్చునిటీ ఫర్ యూత్ అండ్ పార్టిసిపేషన్ ఇన్ గ్లోబల్ సినారియో అన్న టాపిక్‌పై పుణెలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఏ దేశంతో సంబంధాల ను నెలకొల్పడం కష్టంగా ఉంటుందని మంత్రి ఓ ప్రశ్న వేశారు.

దానికి ఆయన సమాధానం ఇస్తూ పాకిస్థాన్ అని అన్నారు. పొరుగు దేశంతో ఉన్న సంబంధాలకు మనమే కారణమని ఆయన పేర్కొన్నారు. 1947లో కాశ్మీర్‌ను పాక్ ఆక్రమించిందని, దానికి భారతీయ ఆర్మీ కౌంటర్ ఇచ్చిం దని, ఆ తర్వాత దేశం ఏర్పడింద`న్నారు. పాకిస్థాన్ వాడుతున్న ఉగ్రవాదం గురించి ఐక్యరాజ్యసవి ుతిలో తొలి రోజుల్లో చెప్పలేదనా న్రు.ఉగ్రవా దాన్ని ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించేది లేదన్నారు. విదేశాంగ విధానంలో మార్పు గురించి అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. 50 శాతం యధావిధిగా ఉందని, మరో 50 శాతం మారినట్లు ఆయన చెప్పారు. ఉగ్రవాదం విష యంలో మార్పు చెందినట్లు ఆయన తెలిపారు. ఒకవేళ ముంబై అటాక్ లాంటి ఘటన ఇప్పుడు జరిగితే, ఒకవేళ ఆ ఘటనకు స్పందించకుంటే, అప్పుడు జరగబోయే దాడులను ఎవరు నియంత్రిస్తారని మంత్రి జైశంకర్ అన్నారు.

బోర్డర్ బయట ఉన్నామని ఉగ్రవాదులు అనుకోరాదు అని, మమ్మల్ని ఎవరూ టచ్ చేయలేరన్న ఆలోచన తగదు అని, ఉగ్రవాదులు ఎటువంటి రూల్స్ లేకుండా వ్యవహరిస్తుంటారు కాబట్టి.. వాళ్లకు సమాధానం ఇవ్వాలంటే మనం కూడా రూల్స్ పాటించాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు.

## పాకిస్థాన్‌లో రెచ్చిపోయిన ఉగ్రవాదులు..

### -బస్సును అడ్డుకుని, 9 మంది ప్రయాణికులను కిడ్నాప్ చేసి చంపిన ముష్కరులు



కరాచి ఏప్రిల్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: పాకిస్థాన్ లోని బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో ఉగ్రవాదులు రెచ్చిపోయారు. నోష్కి జిల్లాలోని హైవేపై కాపు కాసిన కొందరు ముష్కరులు, క్వెట్టా నుంచి తఫ్తాన్‌కు వెళ్తున్న ఓ బస్సును అడ్డుకుని, అందులోని 9 మంది ప్రయానికులను కిడ్నాప్ చేసి పర్వత ప్రాంతాలకు తీసుకెళ్లారు. దీంతో భయభ్రాంతులకు గురైన ఇతర ప్రయాణికులు పోలీస్‌లకు సమాచారం అందించగా పోలీస్‌లు గాలింపు చర్యలు చేపట్టారు. ఓ వంతెన సమీపంలో తొమ్మిది మంది ప్రయాణికుల మృతదేహాలు దొరికాయి. మరో సంఘటనలో ఇదే రహదారిపై ప్రయాణిస్తున్న కారుపై దుండగులు కాల్పులకు పాల్పడ్డారు.ఈ సంఘటనలో ఇద్దరు ప్రయాణికులు మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. అయితే ఇప్పటివరకు ఏ ఉగ్రసంస్థ ఈ సంఘటనలకు బాధ్యత వహించలేదు. బలూచిస్థాన్ ముఖ్యమంత్రి మీర్ సర్ఫరాజ్ బుగ్తీ ఈ సంఘటనలకు స్పందించారు. ఈ దుర్ఘటనలకు పాల్పడిన ఉగ్రవాదులను క్షమించబోమన్నారు. అంతర్గత వ్యవహారాల మంత్రి మొహ్సిన్ నఖ్వీ స్పందిస్తూ మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు.

## అంబేద్కర్ పుణ్యమా అని తెలంగాణ సాధించుకున్నాం : కేసీఆర్



రంగారెడ్డి, ఏప్రిల్ 13: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పుణ్యమా అని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారా, వారి స్ఫూర్తితో తెలంగాణ సాధించు కున్నామని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. 15 ఏండ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత అనేక త్యాగాలు, లాఠీ దెబ్బలు, కేసులు, జైళ్లు.. వగైరా వగైరా తర్వాత మన తెలంగాణ సాధించుకున్నాం అని కేసీఆర్ గుర్తు చేశారు. చేవెళ్లలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.రేపు అంబేద్కర్ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సమాజం పక్షాన, మన పక్షాన అంబేద్కర్‌కు హృదయపూర్వకమైన నివాళులర్పిస్తున్నాను. ఈ దేశంలోనే ఎక్కడ లేనంత సమున్నత గౌరవం అంబేద్కర్‌కు ఇవ్వాలని రెండు పనులు చేశాం. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పి దేశానికే సమున్నత గౌరవం వచ్చేలా చేశాం. కొత్తగా నిర్మించిన సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టుకున్నాం. 75 ఏండ్లలో ఇలాంటి పని ఎవరూ చేయలేదు. ఇలా ఆ హానీయుడికి నివాళులర్పించామని కేసీఆర్ తెలిపారు.

### చిత్తశుద్ధితో కూడిన కార్యాచరణ కనబడుతలేదు..

రాజకీయాలు వస్తుంటాయి, పోతుంటాయి. ఎన్నికలు కూడా వస్తుంటాయి, పోతుంటాయి. కానీ ప్రజానీకానికి ప్రభుత్వం అంటే ఒక ధీమా, ఒక ధైర్యం. మా ప్రభుత్వం ఉంది మమ్మల్ని ఆదుకుంటుందనే విశ్వాసం ఉండాలి. ప్రజలు కోరుకునేది అదే. యావత్ రాష్ట్ర ప్రజానీకానికి ప్రభుత్వం మీద ఆత్మశిశ్వాసం ఉండాలి. ఈ మధ్య ఎన్నికల్లో నేను చాలా సభల్లో చెప్పాను. ఓటు వేసే ముందు జాగ్రత్తగా ఆలోచించాలి అని చెప్పాను. కొన్ని రకాల ఆలోచనలు, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అంతులేని హామీలు, ప్రలోభాలకు ఓటర్లు గురవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. నాలుగు నెలలు గడిచి ఐదో నెలలో ఉంది కాంగ్రెస్ ప్రభుత్వం. ఏ ఒక్క విషయంలో కూడా ఎన్నికల వాగ్దానాల మీద చిత్తశుద్ధితో కూడిన కార్యాచరణ కనబడుతలేదు. వసతులు, వనరులను కాపాడుకునే నైపుణ్యం కనబడుతలేదు. పదేండ్ల కింద మరిచిపోయిన ఇబ్బందుల మళ్లీ ఇప్పుడు కనబడుతున్నాయని కేసీఆర్ తెలిపారు.

### ఐదు పథకాలు పెట్టాం.. రైతాంగాన్ని కాపాడుకున్నాం..

ఖమ్మం జైల్లో ఉంటే, ఆ తర్వాత ఆరోగ్యం క్షీణిస్తే నిమ్స్‌కు తరలించారు. చావు నోట్లో తలపెట్టి పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించుకున్నాం. రాష్ట్రం వచ్చిన కొత్తలో కరెంట్ కోతలు, కాలిపోయే మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, అందని సాగు, తాగునీరు సమస్యలు. నాడు ఇబ్బందుల్లో రైతాంగం ఉండే. దాన్ని నివారించాలని కోడి తన రెక్కల కింద పిల్లలను కాపాడుకున్నట్టు మనం రైతాంగాన్ని కాపాడుకున్నాం. రైతుకు కులం లేదు. ఎవరికి భూమి ఉండే వారు రైతు. అన్ని వర్గాల్లో ఉన్న రైతులను కాపాడుకోవాలని పట్టుబట్టి ఒక ఐదు పథకాలు పెట్టాం. రైతాంగాన్ని కాపాడుకున్నాం. రైతుబంధు కింద ఎకరానికి రూ.10 వేలు అందించాం. 24 గంటల పాటు రెప్పపాటు పోకుండా నాణ్యమైన విద్యుత్ అందించాం. రైతు చనిపోతే గుంట భూమి ఉన్న 5 లక్షల బీమా వారం పది రోజుల్లో వచ్చేలా చేసుకున్నాం. అదే విధంగా రైతుల పంట మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేసి నేరుగా వారి ఖాతాల్లో డబ్బులు పడేలా చేసుకున్నాం. ఇలా రైతుల్లో ఆత్మవిశ్వాసం కల్పించాం అని కేసీఆర్ తెలిపారు.

## నేడు కాంగ్రెస్ "నిరశన దీక్ష" పాల్గొననున్న మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు

కరీంనగర్, ఏప్రిల్ 13: జిల్లాకు చెందిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో 10ఏళ్ళ బీజేపీ తెలంగాణ రాష్ట్రానికి చేసిన అన్యాయంపై, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై రేపు కాంగ్రెస్ "నిరశన దీక్ష" నిర్వహించనున్నట్లు డీసీసీ ప్రకటన విడుదల చేసింది.

ఈ దీక్ష కార్యక్రమానికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కరీంనగర్ డీసీసీ అధ్యక్షులు, మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కరీంనగర్, సిరిసిల్ల, హుజురాబాద్ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలు పురుమల్ల శ్రీనివాస్, కె కె మహేందర్ రెడ్డి, ప్రణవ్ బాబుతో పాటు కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గంలోని అన్ని మండలాల బ్లాక్, మండల, పట్టణ, కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల, విభాగాల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొననున్నట్లు తెలిపారు.

## పాలేరుకు ఇద్దరు పీఏలు...కొత్త చరవాణి

- రెండు మండలాలకు ఒకరి చొప్పున నియామకం
- పాలేరు నా సొంతిల్లు..కంటికి రెప్పలా కాపాడుకుంటా..!
- వారానికోరోజు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో
- సమస్య ఏదైనా నేరుగా నాకే ఫోన్ చేయొచ్చు
- అందుకోసం ప్రత్యేక చరవాణి ఏర్పాటు

-పాలేరు ముఖ్య నాయకుల సమావేశంలో మంత్రి పొంగులేటి



ఖమ్మం, ఏప్రిల్ 13: (నేటినిజం ప్రతినిధి): ''పాలేరు నా సొంతిల్లు...కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత నా పైన ఉంది.... ఎంత పని ఒత్తిడి ఉన్నా ఇక నుంచి వారానికోరోజు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటాను. మిగిలిన సమయాల్లోనూ అందుబాటులో ఉండేందుకు రెండు మండలాలకు ఒకరి చొప్పున ఇద్దరు పీఏలను నియామకం చేయిస్తా. ఈ ప్రక్రియ వారం రోజుల్లోనే అమలవుతుంది. పాలేరు ప్రజలకోసం ప్రత్యేకంగా కొత్త చరవాణి ద్వారా అందుబాటులో ఉండి ప్రతీ సమస్య పరిష్కారానికి చొరవ చూపుతా" అని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి, కూసుమంచి మండలాలకు చెందిన ముఖ్య నాయకులతో శనివారం వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత నాయకుల అభిప్రాయాలను తెలుసుకున్న అనంతరం ఆయన ప్రసంగించారు.

ఆ వివరాలు మంత్రి మాటల్లోనే....పాలేరు ప్రజల ఆశీస్సులు... దీవెనలతో ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రిని అయిన నేను వారిని అంటిపెట్టుకునే ఉంటా...! మూడు నెలల పాలన హడావిడిగా గడిచిపోయింది. ఎన్నో సమస్యలు పరిష్కరించినప్పటికీ...పరిష్కారానికి నోచుకోనివి ఇంకా ఉన్నాయి. వాటన్నింటిని కూడా పరిష్కరించేందుకు కొత్త ప్రణాళికను రూపొందించాను. ఇక నుంచి పాలేరుకు ప్రత్యేకంగా ఇద్దరు పీఏలను నియమిస్తా. రెండు మండలాలకు ఒక్కరు చొప్పున 24గంటలూ అందుబాటులో ఉంచుతా. రెవెన్యూ, పోలీసు, విద్యుత్, మంచినీరు.. ఇలా సమస్య ఏదైనా అది వెంటనే పరిష్కారం అయ్యేలా వారు మీకు అందుబాటులో ఉంటారు. పాలేరు నియోజకవర్గ ప్రజలు, నాయకులు, కార్యకర్తల కోసమే ప్రత్యేకించి కొత్త చరవాణిని అందుబాటులోకి తీసుకువస్తాను. కేవలం ఆ చరవాణిని మీ కోసమే వినియోగిస్తాను. ఏ సమయంలోనైనా ఆ చరవాణికి మీరు ఫోన్ చేసి నాతో మాట్లాడొచ్చు. నెలలో నాలుగు రోజులు, వారంలో ఒకరోజు పాలేరులో పర్యటించి మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటాను. ఏ నమ్మకంతోనైతే ఇక్కడి ప్రజలు నన్ను గెలిపించుకున్నారో ఆ నమ్మకాన్ని వమ్ము చేయబోను.... అంటూ మంత్రి పొంగులేటి తన ప్రసంగాన్ని ముగించారు.

## నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షం

### -అకాల వర్షాల వర్షంతో కన్నీరు మున్నీరవుతున్న అన్నదాతలు

నిజామాబాద్ ఏప్రిల్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా వర్షం కురుస్తున్నది. పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురుగాలులు వీస్తున్నాయి. ఉదయం నుంచి జిల్లా అంతటా వర్షం పడుతున్నది. అయితే అకాల వర్షాల వర్షంతో అన్నదాతలు కన్నీరుమున్నీంవుతున్నారు. వరి, మొక్కజొన్న, పొద్దు తిరుగుడు పంటకు నష్టం కలిగిందని వాపోతున్నారు. బాన్సువాడ, బీర్కూరు మండల కేంద్రంలోని మార్కెట్‌లో రైతులు పంటను ఆరబెట్టగా వర్షానికి పూర్తిగా తడిసిపోయింది.అకాల వర్షాలతో ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోయాయి. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడిసిముద్దయింది. దీంతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఆందోళ చెందుకున్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతలను ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. కాగా, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో కూడా శనివారం ఉదయం వర్షం కురిసింది.

## వరికి రూ.500ల బోనస్‌పై విధి విధానాలు రూపొందిస్తున్నాం.. శ్రీధర్ బాబు


హైదరాబాద్, ఏప్రిల్ 13:తెలంగాణ రైతాంగానికి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ గుడ్ న్యూస్ చెప్పారు. వరి ధాన్యానికి రూ.500ల బోనస్‌పై విధి విధానాలు రూపొందిస్తున్నామని తెలిపారు. శనివారం మంత్రి శ్రీధర్ బాబు మీడియా ప్రతినిధితో మాట్లాడుతూ ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన గ్యారంటీలన్నీ అమలు చేస్తామని స్పష్టం చేశారు. రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని పండించిన ప్రతీ గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చారు. కావాలనే ప్రభుత్వంపై బీఆర్ఎస్, బీజేపీలు కుట్ర పూరితంగా బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు.

పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కుట్ర చేస్తున్నాయన్నారు. అసలు బీఆర్ఎస్, బీజేపీ మాకు పోటీయే కాదని అన్నారు. రాష్ట్రంలో 12 సీట్లలో తాము జెండా ఎగరేయబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ వేగవంతంగా జరుగుతోందని అన్నారు. ఇందులో ఎవరున్నా బయటకు వస్తారని చెప్పారు. తమ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడబోదని అన్నారు. అలాంటి సంస్కృతి తమకు లేదని వెల్లడించారు.

## మున్నేరు సీసీ వాల్ ప్రొటెక్షన్ నిర్మాణ పనులపై సంస్థ ప్రతినిధులతో తుమ్మల భేటి

ఖమ్మం, ఏప్రిల్ 13: (నేటినిజం ప్రతినిధి): మున్నేరు సీసీ వాల్ ప్రొటెక్షన్ నిర్మాణ పనులపై నిర్మాణ సంస్థ ప్రతినిధులతో భేటీ అయిన రాష్ట్ర వ్యవసాయ, సహకార,చేనేత, మార్కెటింగ్ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా ఈ ప్రాజెక్ట్ రెండు నియోజకవర్గాల ప్రజలకు సంబంధించినదని, ఇరువైపులా ప్రజలను ఆహ్లాదపరిచే విధంగా నిర్మించాలని, వీలైతే బోటింగ్ కూడా ఏర్పాటు చేయాలని, భవిష్యత్తులో వాల్ ఎత్తు పెంచుకోవడానికి వీలుగా నిర్మాణం చేపట్టాలని సూచించారు.

అంతే కాకుండా వర్షాకాలంలో ఎంత వరద వచ్చినా మురుగు కాలువల ద్వారా పట్టణంలోకి బ్యాక్ వాటర్ రాకుండా ప్రతిష్టమైన డ్రైనేజీ సిస్టంను ఏర్పాటు చేయాలని, ప్రాజెక్ట్ మొదలైన ప్రాంతం నుండి ప్రకాష్ నగర్ క్రింద ప్రాంతం వరకు ఎపుడూ నీళ్ళు నిలువ వుండే విధంగా ఏర్పాట్లు చేయాలని అవసరమైతే కొత్త చెక్ డ్యాంల నిర్మాణానికి ప్రపోజల్స్ తయారు చేసి ఖమ్మం పట్టణానికి త్రాగు నీరు ఎద్దడి రాకుండా చూడాలని కోరారు. అదేవిధంగా నదిలో చెత్త పడేయకుండా రెయిలింగ్ ఏర్పాటు చేయాలని, వైకుంత ధామం దగ్గర స్నానాలు చేయడం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, అవసరమైన చోట మెట్లు కూడా ఏర్పాటు చేస్తే బాగుంటుందని అన్నారు. ప్రాజెక్ట్ కి సంబంధించిన భూసేకరణ విషయంలో ఏదైనా సమస్య తలెత్తితే నా దృష్టికి తీసుకువస్తే కలక్టర్ తో మాట్లాడి సమస్య పర్కారానికి కృషి చేస్తానని నిర్మాణ సంస్థ ప్రతినిధులకు హామీ ఇచ్చారు.



నేటి కందం- నేటికీ అందం

కోరిన ఆశయములు నెర
వేరగ మనవారలెల్ల-వెస-కౌలాలం
పూరు నగరమున జరిపిరి
తీరుగ రెండవ ప్రపంచ తెలుగుల సభలన్

(14-4-1981 రెండవ ప్రపంచ తెలుగు మహాసభలు కౌలాలంపూరులో ప్రారంభమైనరోజు)



-రాధశ్రీ
సెల్:9494481210

# అగ్ని భద్రత అవగాహనతో సమాజాభివృద్ధి !

## (14 ఏప్రిల్ 'జాతీయ అగ్నిమాపకదళ సేవల దినోత్సవం' సందర్భంగా)

14 ఏప్రిల్ 1944న ముంబాయ్ డాక్ విష్ఫోటన మంటల్లో ప్రాణాలు కోల్పోయిన 71 మంది అగ్నిమాపక సిబ్బంది జ్ఞాపకార్థం ప్రతి ఏటా 14 ఏప్రిల్‌న 'జాతీయ అగ్నిమాపకదళ సేవల దినోత్సవం (నేషనల్ ఫైర్ సర్వీసెస్ డే)' నిర్వహించుట జరుగుతోంది. జాతీయ అగ్నిమాపక సేవల దినం-2024 సందర్భంగా అగ్నిమాపకదళ శిక్షణ కేంద్రంలోని 'అమరవీరుల స్మారక చిహ్నం' వద్ద శ్రద్ధాంజలి ఘటించి, రెండు నిమిషాల నిశ్శబ్దాన్ని పాటిస్తారు. అగ్నిమాపక సిబ్బంది అమూల్య సేవలను కొనియాడేందుకు ఏప్రిల్ 14 నుంచి 20 వరకు 'అగ్నిమాపక వారోత్సవాలు' లేదా 'అగ్నిమాపకదళ సేవల వారోత్సవాలు' పాటించుట కూడా జరుగుతోంది. అగ్నిమాపకదళ సభ్యులకు, సాధారణ జనాలకు అవగాహనలు, అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, ముద్రణ సామాగ్రి పంచడం, గోడ పత్రికలు, సామాజిక మాద్యమాల్లో ప్రచారాలు నిర్వహించుట జరుగుతుంది. నేషనల్ ఫైర్ సర్వీసెస్ డే - 2024 నినాదంగా "అగ్ని భద్రత అవగాహనతో దేశాభివృద్ధికి ఊతం (ఎన్స్యూర్ ఫైర్ సేఫ్టీ, కంట్రీబ్యూట్ టు నేషన్ బిల్డింగ్)" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతుంది.

**అగ్నిమాపకదళ సేవల వారోత్సవాలు:**

అగ్నిమాపకదళ సేవల వారోత్సవాల్లో నగర ప్రధాన కూడళ్ళలో నమూనా అగ్నిమాపకదళ ప్రదర్శనలు, అగ్నిమాపక సిబ్బంది కవాతులు, విధినిర్వహణలో అసమాన ప్రతిభ కనబరిచిన సిబ్బందికి సన్మానాలు లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. అగ్నికి ఆహుతి అయిన ఆస్తిని జాతీయ నష్టంగా గుర్తించాలని, అగ్ని ప్రమాదాలను నివారించే చర్యలు తీసుకోవాలని, మంటలు అంటుకున్నపుడు సత్వరమే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించి ఆస్తి, ప్రాణ నష్టాన్ని తగ్గించడం లాంటి చర్యలు చేపట్టుటలో ప్రజలు జాగృతం కావాలని అవగాహన కల్పిస్తారు.

**అగ్నిమాపక కేంద్రాల కొరతలో భారతం:**

జనావాసాలు, విద్యాలయాలు, సమావేశాలు, భవనాలు, పరిశ్రమలు, విమానయానాలు, అడవులు లాంటి అనేక ప్రదేశాలకు అగ్నిమాపకదళ సేవలు అవసరం అవుతాయి. అగ్నిమాపక సిబ్బంది, విష్ఫోటన రసాయనాల నిపుణులు, అత్యవసర వైద్య సిబ్బంది, ఆపరేటర్లు, మెకానిక్స్, స్వచ్ఛంధ సేవా కార్యకర్తలకు సరైన శాస్త్రీయ అగ్నిమాపక శిక్షణ అవసరం అవుతుంది. ఎరుపు (మంట), నీలి (నీరు) రంగు రిబ్బన్లను అగ్నిమాపకదళ సభ్యులు ధరిస్తారు. మన దేశ జనాభాకు 8,559 అగ్నిమాపక కేంద్రాల అవసరం ఉండగా, 2,987 కేంద్రాలు మాత్రమే సేవలు అందిస్తున్నాయి. ఫైర్ సర్వీసులు, సివిల్ డిఫెన్స్, హోంగార్డుల సేవలను అగ్నిమాపక విభాగం తీసుకుంటుంది. అత్యవసర సేవలను సాధారణ ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు కేంద్ర ప్రభుత్వం టోల్ ఫ్రీ ఫోన్ సౌకర్యం 112 - నేషనల్ ఎమర్జన్సీ, 100 - పోలీస్, 101 - ఫైర్, 102 - అంబులెన్స్, 108 - ప్రకృతి వైపరీత్యాల నియంత్రణ సేవలు 24 గంటలు పని చేస్తున్నాయి.

మన ప్రాణాలనే కాకుండా ఆస్తి నష్ట నివారణ, ఇతర జీవుల రక్షణకు తమ ప్రాణాలను సహితం అడ్డుపెట్టి, నిస్వార్థ సేవలు అందిస్తున్న అగ్నిమాపకదళ సభ్యులకు వినయపూర్వక కృతజ్ఞతలను తెలియజేద్దాం.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

# ప్రత్యేక వంశపారంపర్య చట్ట పాలనకు జవాబుదారీగా ఉండటాన్ని గమనించడం ఓదార్పునిస్తుంది - ఉపరాష్ట్రపతి



న్యూఢిల్లీ, ఏప్రిల్ 13:వైస్ ప్రెసిడెంట్, శ్రీ జగదీప్ ధన్‌ఖర్ ఈ రోజు విశేషమైన వంశపారంపర్యంగా చట్ట పాలనకు బాధ్యత వహించాలని సూచించారు, అదే సమయంలో "దీనికి ప్రతిఘటన ఉంటుంది" అని హెచ్చరించింది.

కొంతమంది వ్యక్తులు, పెంపకం లేదా ఇతరత్రా, చాలా భిన్నంగా వ్యవహరించడం అలవాటు చేసుకున్నారని మరియు చట్టం నుండి ఒక రకమైన రోగనిరోధక శక్తిని పొందుతారని ప్రస్తావిస్తూ, "చట్టం యొక్క నియమం తమకు చాలా దగ్గరగా వస్తున్నట్లు గుర్తించినప్పుడు వారు ఎందుకు వీధుల్లోకి రావాలని శ్రీ ధంఖర్ ప్రశ్నించారు. సాధారణ ప్రక్రియలో వారిని జవాబుదారీగా చేయాలా..

చట్టానికి కట్టుబడి ఉండటం ప్రజాస్వామ్యానికి అమృతం అని అభివర్ణించిన వీపీ, చట్టం ముందు సమానత్వం లేకపోతే ప్రజాస్వామ్యానికి అర్థం లేదని ఉద్ఘాటించారు. గత కొన్నేళ్లుగా కనిపిస్తున్న మార్పుపై సంతోషం వ్యక్తం చేసిన ఆయన ఇప్పుడు ప్రతి ఒక్కరూ చట్టానికి అనుకూలంగా ఉన్నారని పేర్కొన్నారు. "సమాజంలో ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి తప్పించుకుంటే, అతను ఏకైక లబ్ధిదారుడు, కానీ మొత్తం సమాజం బాధపడుతుంది" అని ఆయన మరింత నొక్కి చెప్పారు.

ఈరోజు వైస్ ప్రెసిడెంట్స్ ఎన్‌క్లేవ్‌లో ప్రొఫెసర్ రామన్ మిట్టల్ మరియు డాక్టర్ సీమా సింగ్ రచించిన ''ది లా అండ్ స్పిరిచువాలిటీ: రీకనెక్టింగ్ ది బాండ్'' పుస్తకాన్ని విడుదల చేసిన అనంతరం సభను ఉద్దేశించి ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ, భారత్‌ను "ప్రపంచంలోని ఆధ్యాత్మిక కేంద్రం''గా అభివర్ణించారు. భారతదేశం 5000 సంవత్సరాల నాగరికతతో, తన కాలానికి అతీతమైన గ్రంథాలు, తాత్విక గ్రంథాలు మరియు సాంస్కృతిక అభ్యాసాల ద్వారా ప్రపంచానికి 'ధర్మ' మరియు 'ఆధ్యాత్మికత' సందేశాన్ని నిరంతరం వ్యాప్తి చేసిందని ఆయన అన్నారు. కష్టపడి సంపాదించిన ఈ వారసత్వాన్ని ప్రస్తావిస్తూ, మన పురాతన వారసత్వాన్ని మనం ఎలా నిలబెట్టుకోవాలో ప్రతి ఒక్కరూ ప్రతిబింబించాల్సిన అవసరాన్ని ఎఖ వ్యక్తం చేశారు.

ప్రతి పార్లమెంటేరియన్ వేదాలకు వేదాల కాపీలు అందుబాటులో ఉంచాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రులకు తాను సూచించినట్లు ప్రస్తావిస్తూ, శ్రీ ధంఖర్ ఇలా వ్యాఖ్యానించారు, "నన్ను నమ్మండి, మీ పడక పక్కన వేదాలు ఉంటే మానవాళికి చాలా మేలు జరుగుతుంది, ఎందుకంటే రుచి చూసే మానవులు వేదాలు వారి ఆత్మల నుండి మాట్లాడతాయి, మనస్సు లేదా హృదయం నుండి కాదు. ఒకరు మనస్సు నుండి మాట్లాడినప్పుడు, వారు హేతుబద్ధతతో ఆధిపత్యం చెలాయిస్తారు; ఒకరు హృదయపూర్వకంగా మాట్లాడినప్పుడు, వారు భావోద్వేగ అంశాలచే ఆధిపత్యం చెలాయిస్తారు, కానీ ఆత్మ కలయిక ఉన్నప్పుడు, విషయాలు చాలా భిన్నంగా ఉంటాయి.

ఈ కార్యక్రమంలో ఢిల్లీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ యోగేష్ సింగ్, ప్రొఫెసర్ రామన్ మిట్టల్, డాక్టర్ సీమా సింగ్, ఇతర ప్రముఖులు కూడా పాల్గొన్నారు.

# పోలీసుల ముమ్మర తనిఖీలు.. పట్టుబడ్డ రూ. 5.23లక్షలు

అమరావతి, ఏప్రిల్ 13:ఏపీలో ఎన్నికల నేపథ్యంలో పోలీసులు వాహనాల తనిఖీలను ముమ్మరం చేశారు. ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ నగదు తరలింపుకు అడ్డుకట్ట వేస్తున్నారు. ఈనేపథ్యంలో ఇవాళ శ్రీకాకుళం జిల్లాలో రూ. 5.23లక్షల నగదును పట్టుకున్నారు.

రాజాం మండలం, పొగిరి చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. కారులో తరలిస్తున్న రూ. 5.23లక్షల నగదను సీజ్ చేశారు. ఎటువంటి పత్రాలు లేకపోవడంతో డబ్బు స్వాధీనం చేసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# 21 రాష్ట్రాలు/యూటీలలో 102 పిసిలు మరియు అరుణాచల్ & సిక్కింలో 92 అసెంబ్లీ నియోజకవర్గాలు పోలింగ్‌కు సిద్ధం



న్యూఢిల్లీ, ఏప్రిల్ 13:21 రాష్ట్రాల్లోని 102 పార్లమెంటరీ నియోజక వర్గాలకు ఏప్రిల్ 19, 2024న పోలింగ్ జరగనుంది, ఇందులో 127 మంది సాధారణ పరిశీలకులు, 67 మంది పోలీసు పరిశీలకులు మరియు 167 మంది వ్యయ పరిశీలకులు నియమించబడ్డారు. నామినేషన్ యొక్క చివరి తేదీ అంటే 26 మార్చి, 2024 కంటే ముందు అందరూ నియోజకవర్గాల్లో నివేదించారు. శ. రాజీవ్ కుమార్, ప్రధాన ఎన్నికల కమిషనర్ ఎస్. జ్ఞానేష్ కుమార్, ఎన్నికల కమిషనర్ మరియు శ్రీ. పోలింగ్ స్టేషన్‌లలో ఓటర్లకు అన్ని సౌకర్యాలు ఉండేలా చూడాలని, ముఖ్యంగా మొదటి దశ ఓటింగ్‌కు దగ్గరలో ఎలాంటి ప్రేరేపణలు ఉండవని, బలగాలను సక్రమంగా వినియోగించుకోవాలని, శాంతిభద్రతలను పటిష్టంగా పర్యవేక్షించాలని ఎన్నికల కమిషనర్ సుఖ్‌బీర్ సింగ్ సంధు పరిశీలకులను కోరారు. .

# జమ్మూ మరియు ఉదంపూర్‌లోని అన్ని వలస జోన్లలో ప్రత్యేక పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13:2024 సార్వత్రిక ఎన్నికలలో కాశ్మీరీ వలసదారులకు ఓటింగ్‌ను సులభతరం చేసే ప్రధాన నిర్ణయంలో, జమ్మూ మరియు ఉదంపూర్‌లో నివసిస్తున్న లోయ నుండి స్థానభ్రంశం చెందిన వ్యక్తుల కోసం ఫారం-ఓ నింపే గజిబిజి విధానాన్ని భారత ఎన్నికల సంఘం (ఇఅఎ) రద్దు చేసింది. అదనంగా, జమ్మూ మరియు ఉధంపూర్ వెలుపల నివసించే వలసదారుల కోసం (ఫారమ్ ఓ సమర్పించడం కొనసాగించేవారు), ఇఅఎ ఫారం-ఓతో అనుబంధించబడిన సర్టిఫికేట్ యొక్క స్వీయ-ధృవీకరణను ఆమోదించింది, తద్వారా గెజిటెడ్ అధికారి ద్వారా ఈ సర్టిఫికేట్ ధృవీకరించబడే అవాంతరాన్ని తొలగిస్తుంది. ఎన్నికల కమిషనర్లు శ్రీ జ్ఞానేష్ కుమార్, డాక్టర్ సుఖ్‌బీర్ సింగ్ సంధులతో కలిసి ఈరోజు సీఈసీ శ్రీ రాజీవ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశం తర్వాత కమిషన్ ఈ నిర్ణయం తీసుకుంది.

ఫ్రాంచైజీ హక్కును వినియోగించుకోవడంలో వారికి చాలా ఇబ్బందిని కలిగించే ప్రతి ఎన్నికలలో ఫారం-ఓ నింపడంలో వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అంచనా వేస్తూ అనేక కాశ్మీరీ వలస సమూహాల నుండి వివిధ ప్రాతినిధ్యాలు అందాయి. ఫారమ్-ఓ విధానం ఈ ఓటర్లను ఇతర ఓటర్లతో పోలిస్తే అదనపు బ్యూరోక్రాటిక్ అడ్డంకులను ఎదుర్కొంటుంది మరియు ఫారం-ఓ నింపే ప్రక్రియ తరచుగా సంక్లిష్టంగా మరియు గజిబిజిగా ఉంటుంది, నిర్దిష్ట డాక్యుమెంటేషన్, మైగ్రేషన్ స్థితికి సంబంధించిన రుజువు మరియు గెజిటెడ్ అధికారి ద్వారా ధృవీకరణ అవసరం. ప్రధాన ఎన్నికల అధికారి, జమ్మూ మరియు కాశ్మీర్ కూడా 09.04.2024న కమిషన్‌కు తగిన సంప్రదింపులతో మరియు రాజకీయ పార్టీలతో పూర్తి ఒప్పందంతో తన వ్యాఖ్యలను సమర్పించారు. ఈ పథకానికి సంబంధించి అనేక కాశ్మీరీ వలస సమూహాల నుండి వచ్చిన ప్రాతినిధ్యాలు, రాజకీయ పార్టీల నుండి వచ్చిన అభిప్రాయాలు మరియు జమ్మూ మరియు కాశ్మీర్ బు ప్రధాన ఎన్నికల అధికారి వ్యాఖ్యలను పరిగణనలోకి తీసుకున్న కమిషన్, కాశ్మీరీ వలసదారులు తాత్కాలిక శిబిరాల్లో వ్యక్తిగతంగా ఓటు వేయడానికి పథకాన్ని నోటిఫై చేసింది.

# నిర్ణేతలు మీరే.. మీ తీర్పుతోనే న్యాయం - షర్మిల

**-అన్యాయంపై నా పోరాటం**
**-హత్యకేసులోని నిందితులు గెలవద్దు**
**-రాజన్న లెక్కనే సేవ చేస్తా**
**-ఎంపీగా గెలిపించండి**
**-వైఎస్ వివేకా ఘాట్ వద్ద నివాళులు**
**-కాంగ్రెస్ లో ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు చేరిక**
**-మేనత్త విమలమ్మకు కౌంటర్**

అమరావతి, ఏప్రిల్ 13: "ఓ వైపు రాజశేఖర్‌రెడ్డి బిడ్డ నిలబడింది.. రాజశేఖర్‌రెడ్డి తమ్ముడు వివేకాను హత్య చేయించిన అవినాష్ రెడ్డి మరో వైపు నిలబడ్డాడు.. మీకు ఎంపీగా రాజశేఖర్‌రెడ్డి బిడ్డ కావాలా?? అవినాష్ రెడ్డి కావాలా? తేల్చుకోండి.. న్యాయం వైపు నిలబడి నేను చేస్తున్న పోరాటానికి మీరే నిర్ణేతలు.. "అని పీసీసీ అధ్యక్షురాలు, కడప కాంగ్రెస్? ఎంపీ అభ్యర్థి వైఎస్ షర్మిల అన్నారు. శనివారం వైఎస్ వివేకానంద రెడ్డి కుమార్తె డాక్టర్ సునీతా రెడ్డి తో కలిసి జమ్మలమడుగు నియోజకవర్గం ముద్దనూరులో బస్సుయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో షర్మిల మాట్లాడుతూ.. ఓ వైపు న్యాయం, ధర్మం ఇంకో వైపు అధికారం డబ్బు ఉన్నాయన్నారు.

తాము వైఎస్ఆర్, వివేకా మీ బిడ్డలమని, వారిలాగే మేము మీకు సేవ చేయాలని వచ్చామని తెలిపారు. స్వయంగా చిన్నాన్న వివేకాను హత్య చేసి ఐదేళ్లయినా ఇంత వరకు హంతకులకు శిక్ష పడలేదన్నారు. స్వయంగా జగన్ మోహన్ రెడ్డి హంతకులను కాపాడుతున్నారని ఆరోపించారు. అధికారం అడ్డుపెటుకొని దోషులను కాపాడుతున్నారని విమర్శించారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న అవినాష్ రెడ్డి దర్జాగా బయట తిరుగుతున్నాడని, ఈ అన్యాయం తట్టుకోలేక నే? వైఎస్ఆర్ బిడ్డ పోటీ చేస్తోందన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి లాగే నేను మీకు సేవ చేసేందుకే వచ్చా. ఎంపీగా గెలిపించండని కోరారు. ఇక్కడే ఉండి మీకు సేవ చేస్తా. ఎవరిని గెలిపించాలో ఇక నిర్ణయితలు మీరే.. ప్రజలు తీర్పు చెప్పే సమయం ఆసన్నమయ్యిందని షర్మిల అన్నారు.

**ఆధారాలతోనే మాట్లాడుతున్నాం-- మేనత్తకు షర్మిల కౌంటర్**

ఎపి పిసిసి చీఫ్ షర్మిల, వివేకా కుమార్తె సునీత కుటుంబ పరువు తీస్తున్నారంటూ మేనత్త విమలమ్మచేసిన వ్యాఖ్యలపై షర్మిల ఘాటుగా స్పందించారు. కడప జిల్లా నున్నపురాళ్లపల్లిలో షర్మిల మీడియాతో మాట్లాడుతూ,



చనిపోయింది సొంత అన్న అని విమలమ్మ మరిచిపోయినట్టుంది అంటూ ఎత్తిపొడిచారు. వివేకా హత్య విషయంలో తామేమీ ఆధారాలు లేకుండా మాట్లాడడంలేదని స్పష్టం చేశారు. హత్య కేసులో ఆధారాలు ఉన్నందునే గట్టిగా చెబుతున్నామని అన్నారు. మళ్లీ అలాంటి అన్యాయం జరగకూడదనే అక్కాచెల్లెళ్లం పోరాడుతున్నామని షర్మిల వివరించారు. హత్యా రాజకీయాలు ఆగాలనేదే తమ పోరాటం అని పేర్కొన్నారు. "విమలమ్మ కుమారుడికి జగన్ పనులు ఇచ్చారు. ఆర్థికంగా బలపడినందువల్లే విమలమ్మ అన్నీ మరిచిపోయారు. వివేకా ఎంత చేశారో విమలమ్మకు ఏమీ గుర్తులేనట్టుంది" అంటూ షర్మిల ధ్వజమెత్తారు.

**వివేకానంద ఘాట్ వద్ద నివాళులు..**

బస్సు యాత్ర ప్రారంభానికి ముందు షర్మిలా రెడ్డి పులివెందులలోని వైఎస్ వివేకానంద రెడ్డి ఘాట్ వద్ద నివాళులు అర్పించారు. డాక్టర్ సునీతా రెడ్డితో కలిసి వైఎస్ వివేకా తోపాటు వైయస్ కుటుంబ సభ్యుల సమాధులకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

**కాంగ్రెస్‌లో ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు చేరిక..**

వైసీపీకి మరో షాక్ తగిలింది. పి. గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ఆ పార్టీని వీడారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ ఎన్నికల్లో టికెట్ ను ఆయన స్థానంలో విప్పర్తి వేణుగోపాల్ కు వైసీపీ కేటాయించింది. అప్పటి నుంచి అసంతృప్తిగా ఉన్న చిట్టిబాబు శనివారం పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ లో చేరారు. వైఎస్ఆర్ జిల్లా ముద్దనూరులో పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# వృద్ధులు మరియు దివ్యాంగుల ఓటర్ల ఇంటి వద్దకు చేరుకోవడానికి EC అదనపు మైలు దూరం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13:2024 లోక్‌సభ ఎన్నికల్లో వృద్ధులు మరియు వికలాంగులకు ఇంటి వద్ద ఓటు వేసే సదుపాయాన్ని తొలిసారిగా లోక్‌సభ ఎన్నికల్లో భారత ఎన్నికల సంఘం (ఇఅఎ) అందించింది. 85 ఏళ్లు పైబడిన ఓటర్లు మరియు 40% బెంచ్‌మార్క్ వైకల్యం ఉన్న వికలాంగులు (ఖలిఆబ) ఐచ్ఛిక ఇంటి ఓటింగ్ సదుపాయాన్ని పొందవచ్చు. ఈ వర్గంలోని ఓటర్లు ఇప్పటికే మొదటి మరియు రెండవ దశ పోలింగ్ కోసం తమ ఓటు వేయడం ప్రారంభించారు. ఈ చొరవ ఎన్నికల ప్రక్రియ యొక్క చేరిక మరియు ప్రాప్యతను నిర్ధారించడం మరియు ప్రజాస్వామ్య భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. దేశవ్యాప్తంగా 81 లక్షల 85+ వయస్సు గల ఓటర్లు మరియు 90 లక్షల + దివ్యాంగుల ఓటర్లు నమోదు చేసుకున్నారు.

వృద్ధులు, దివ్యాంగులకు ఇంటింటికే ఓటు వేసే సదుపాయం కల్పించడం ద్వారా కమిషన్ వారి పట్ల చూపుతున్న శ్రద్ధ, గౌరవం ఇదేనని ఎన్నికల కమిషనర్ శ్రీ జ్ఞానేష్ కుమార్, డాక్టర్ సుఖ్‌బీర్ సింగ్ సంధుతో పాటు ప్రధాన ఎన్నికల కమిషనర్ శ్రీ రాజీవ్ కుమార్ ప్రకటించారు. సమాజం దానిని రోజువారీ జీవితంలో స్వీకరించాలి. ఫేజ్ 1 పోల్స్‌లో ఇంటి ఓటింగ్ సౌకర్యాన్ని పొందిన ఓటర్లు ఇఅఎ చొరవకు కృతజ్ఞతలు మరియు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఇంటి నుండి ఓటింగ్ అనేది పూర్తి స్థాయి పోలింగ్ సిబ్బంది మరియు భద్రతా సిబ్బంది ప్రమేయంతో ఓటింగ్ గోప్యతను శ్రద్ధగా నిర్వహించబడుతుంది. దీనితో, శారీరక పరిమితులు లేదా వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి పౌరుడి స్వరానికి ప్రాముఖ్యతనిచ్చే మరింత సమానమైన మరియు ప్రాతినిధ్య ప్రజాస్వామ్యాన్ని సులభతరం చేయడానికి ఇఅఎ మరో నిర్ణయాత్మక అడుగు వేసింది.

రాజస్థాన్‌లోని చురులో ఎనిమిది మంది పీడబ్ల్యూడీ ఓటర్లు, అందరూ ఒకే కుటుంబానికి చెందినవారు, భారతదేశ ఎన్నికల ప్రజాస్వామ్యం యొక్క బలాన్ని నొక్కిచెబుతూ ఇంటి ఓటింగ్ సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. ఛత్తీస్‌గఢ్‌లో, బస్తర్ మరియు సుక్మా గిరిజన జిల్లాలకు చెందిన 87 ఏళ్ల ఇందుమతి పాండే మరియు 86 ఏళ్ల సోన్మతి బాఘేల్, ఇంటి వద్ద పోస్టల్ బ్యాలెట్‌ను ఉపయోగించి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు మరియు సౌకర్యం కోసం ఎన్నికల కమిషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మహారాష్ట్రలో, ఎల్‌డబ్ల్యూఇ ప్రభావిత ప్రాంతంలోని గడ్చిరోలి జిల్లాలోని సిరోంచ పట్టణంలో ఇద్దరు వృద్ధ ఓటర్లకు ఇంటింటికి ఓటింగ్ సౌకర్యం కల్పించేందుకు ఇఅఎ పోలింగ్ బృందాలు 107 కిలోమీటర్లు ప్రయాణించాయి.

**ఇంటి ఓటింగ్ సౌకర్యం గురించి:**

ఇంటింటికి ఓటు వేసే సదుపాయం అనేది పోలింగ్ స్టేషన్‌లలో ఎన్నికల ప్రక్రియలో పాల్గొనడానికి అడ్డంకులు ఎదుర్కొనే ఓటర్లను శక్తివంతం చేయడానికి ఉద్దేశించిన ప్రగతిశీల చర్య. ప్రత్యేకంగా, ఈ సదుపాయం రెండు కీలకమైన జనాభా సమూహాలకు విస్తరించబడింది: 40% బెంచ్‌మార్క్ వైకల్య ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న వైకల్యాలున్న వ్యక్తులు (PwDలు) మరియు 85 ఏళు పైబడిన సీనియర్ సిటిజన్‌లు. ఈ ఐచ్ఛిక సదుపాయాన్ని ఓటర్లలోని ఈ విభాగాలకు విస్తరించడం ద్వారా, పౌరుల ఓటు హక్కు భౌతిక అవరోధాలు మరియు వైకల్యాలతో చిక్కుకోకుండా చూసుకోవాల్సిన అవసరాన్ని ఎన్నికల సంఘం గుర్తిస్తుంది. ఇది కమిషన్ యొక్క నినాదం - ఓటరు వెనుకబడి ఉండదు.

ఈ సదుపాయాన్ని పొందే విధానం సరళమైనది ఇంకా సమగ్రమైనది. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన ఐదు రోజుల్లోగా అర్హులైన ఓటర్లు ఫారం 12డిని పూర్తి చేసి రిటర్నింగ్ అధికారికి సమర్పించాలి. పిడబ్ల్యుడి ఓటర్లు తమ దరఖాస్తులతో బేస్‌లైన్ వైకల్య ధృవీకరణ పత్రాన్ని సమర్పించారు.

అవసరమైన డాక్యుమెంటేషన్ పూర్తయినప్పుడు ఓటర్ల నివాస స్థలం నుండి ఫారమ్ 12ఆని తిరిగి పొందే బాధ్యత బూత్ లెవల్ ఆఫీసర్ (BLO). జవాబుదారీతనం మరియు పారదర్శకతను కొనసాగించడానికి అభ్యర్థులు ఈ ఓటర్ల జాబితాను అందుకుంటారు; వారు కోరుకుంటే, వారు ప్రక్రియను పర్యవేక్షించడానికి ఒక ప్రతినిధిని ఎంచుకోవచ్చు.

దీని తరువాత, పోలింగ్ అధికారుల ప్రత్యేక బృందం భద్రతా అధికారులతో పాటు వారి ఓట్లను సేకరించేందుకు ఓటరు నివాసాన్ని సందర్శించింది. ముఖ్యంగా, ఓటర్లు తమ ఓటు హక్కును సురక్షితమైన మరియు సౌకర్యవంతమైన పద్ధతిలో వినియోగించుకోవడానికి సిద్ధంగా ఉండటానికి వీలు కల్పిస్తూ, ప్రణాళికాబద్ధమైన సందర్శన సమయానికి ముందే తెలియజేయబడతారు. ప్రక్రియను మరింత వేగవంతం చేయడానికి మరియు ప్రాప్యతను మెరుగుపరచడానికి, ఓటర్లు తమ ఇంటి ఓటింగ్ సదుపాయం సక్రియంగా ఉండే రోజుల గురించి నాటూ ద్వారా నోటిఫికేషన్‌లను కూడా స్వీకరించవచ్చు. పారదర్శకత కోసం పూర్తి ప్రక్రియ వీడియోగ్రాఫ్ చేయబడింది.

# బీసీల ఆశాజ్యోతి బీపీ మండల్

**-బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ యాదవ్**

జడ్చర్ల ఏప్రిల్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);బీసీల ఆశాజ్యోతి, బీసీ



రిజర్వేషన్ల పితామహుడు బీపీ మండల్ అని బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి, కృష్ణ యాదవ్ అన్నారు. బీసీ రిజర్వేషన్ పితామహుడు బీపీ మండల్ 42వ వర్ధంతిని పురస్కరించుకొని బీసీ సేన ఆధ్వర్యంలో శనివారం నాడు జడ్చర్ల పట్టణం సిగ్నల్ గడ్డ దగ్గర. బీపీ మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణయాదవ్, మాట్లాడుతూ బిసి కమిషన్ 2వ చైర్మన్ బిపి మండల్ కృషిఫలితంగానే35సంవత్సరాలుగా స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలురిజర్వేషన్లుపొందుతున్నారని పాలకుల కుట్ర ఫలితంగా రిజర్వేషన్లు 20శాతం దాటడం లేదని విద్యా, ఉద్యోగాలలో 27 శాతం రిజర్వేషన్లను పాలకులు కేవలం ప్రకటనలకే పరిమితం చేసి 10 శాతం కూడా అమలు చేయడం లేదని అన్నారు. బిపి మండల్ నివేదికలోని నలభై సిఫారసులను అమలు చేస్తేనే బీసీలకు ప్రజాస్వామ్యంలో సంపూర్ణ భాగస్వామ్యం లభిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బిపి మండల్ కు భారత రత్న కేటాయించాలని ఆయన జీవిత చరిత్రను విద్యార్థులకు బోధించాలని జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. విద్య, ఉపాధి ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, పారిశ్రామిక రంగాలలో జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు అమలు అయినప్పుడే బీపీ మండల్ కు నిజమైన నివాళులర్పించినట్లు అవుతుందని అన్నారు.కార్యక్రమంలో ఓబీఖూ సీనియర్ నాయకులు దగ్గుల బాలరాజ్, సామజిక వేత్త వడ్లని శేఖర్ యాదవ్ బీసీ సేన మండల అధ్యక్షులు బొలెమోని నిరంజన్, కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్ బీసీసేన మండలప్రధాన కార్యదర్శి గొడుగు నర్సిములు, యాదయ్య యాదవ్ సత్యం, నాగ సాయిలు,బాలు నర్సిములు,శివన్న, రాము మహేష్,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన రఘునాథపాలెం జెడ్పిటిసి



ఖమ్మం, ఏప్రిల్ 13: (నేటినిజం ప్రతినిధి): రఘునాథపాలెం మండలం జడ్పిటిసి మాలోత్ ప్రియాంక బీఆర్ఎస్ పార్టీ నుండి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్, నగర పార్టీ అధ్యక్షులు జావేద్, సీనియర్ నాయకులు గుత్తా వెంకటేశ్వర్ రావు, కార్పొరేటర్లు మలీదు జగన్, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, సైదులు, దిరిశాల చిన్న వెంకటేశ్వరావు, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# 15 ఏళ్ల యువకుడికి అరుదైన సమస్య.. శస్త్రచికిత్సతో సరిచేసిన అమోర్ వైద్యులు




హైదరాబాద్, ఏప్రిల్ 13:హైదరాబాద్‌కు చెందిన అమోర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అండ్ అమోర్ కేన్సర్ వైద్యులు అరుదైన శస్త్ర చికిత్స చేశారు. కుడివైపు ఎదభాగం లోపలకు నొక్కుకుపోయిన భాధపడుతున్న ఓ యువకుడికి 9 గంటలపాటు కష్టపడి విజయవంతగా శస్త్రచికిత్స చేశారు.

వివరాల్లోకెళితే.. పురుషులు అందరికీ ఎద భాగం సమతలంగా ఉంటుందన విషయం తెలిసిందే. కానీ 15 ఏళ్ల ఓ యువకుడికి పుట్టుకతోనే ఒక అవకరం ఏర్పడింది. కుడివైపు ఎద భాగం బాగా లోతుకు నొక్కుకుపోయినట్లు ఉంది. దీనివల్ల అటువైపు ఉండే ఊపిరితిత్తులు కూడా లోపలకు నొక్కుకుపోయి, అతడికి సరిగా ఊపిరి అందేది కాదు. కొంతదూరం నడిచినా విపరీతమైన ఆయాసం వచ్చేది. దీంతో అతడు బాగా ఇబ్బంది పడేవాడు. పలు ఆస్పత్రులకు తిరిగినా ఇందులోని సంక్లిష్టత కారణంగా ఎవరూ కేసు తీసుకోవడానికి ఇష్టపడలేదు. చివరకు నగరంలోని ప్రధాన ఆస్పత్రులలో ఒకటైన అమోర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అండ్ అమోర్ కేన్సర్ సెంటర్‌కు ఆ యువకుడు వచ్చాడు. అతడిని నిశితంగా పరీక్షించి, శస్త్రచికిత్స చేసిన ఆస్పత్రి ఎండీ డాక్టర్ కిశోర్ బి. రెడ్డి ఇందుకు సంబంధించిన వివరాలు తెలిపారు.

"ఆ యువకుడికి పుట్టుకతోనే సమస్య ఉంది. ఎద భాగం లోపలకు నొక్కుకుపోయి ఉండటం వల్ల ఊపిరితిత్తులు కూడా సరిగా పనిచేయని పరిస్థితి ఏర్పడింది. దీన్ని వైద్య పరి భాషలో పెక్టస్ ఎక్స్‌కవాటమ్ అంటారు. ఈ సమస్య ఉన్నవారికి ఊపిరితిత్తులు కూడా బాగా లోపలకు నొక్కుకుపోతాయి. సాధారణంగా మనం ఊపిరి పీల్చుకునేటప్పుడు ఎద భాగం ముందుకు వస్తుంది. ఊపిరి విడిచిపెట్టేటప్పుడు అది లోపలకు వెళుంది. కానీ, ఈ కేసులో అలా కాకపోవడం వల్ల అతడికి ఊపిరి కూడా సరిగా అందేది కాదు. ఇందుకు చాలా సంక్లిష్టమైన శస్త్రచికిత్స చేయాల్సి వచ్చింది. ముందుగా అతడి పక్కటెముకలను కత్తిరించి, లోపల అవసరమైన చోట మెటల్ బార్లు, రిబ్ ప్లేట్లు పెట్టాం. ఈ మెటల్ బార్లను పక్కటెముకల్లో రెండోదాని కింద, ఐదో పక్కటెముక కింద పెట్టాల్సి వచ్చింది. రెండు రిబ్ ప్లేట్లను కూడా పెట్టి, వాటిని పక్కటెముకలకు స్క్రూలతో బిగించాం. రెండు ప్రధాన ఫ్లాప్ కవర్లు కూడా పెట్టడం వల్ల ఎద భాగం మళ్లీ సాధారణ స్థితికి చేరుకుంది. అనంతరం చెస్ట్ డ్రెయిన్ కూడా పెట్టాం" అని డాక్టర్ కిశోర్ బి.రెడ్డి వివరించారు.

ఈ మొత్తం శస్త్రచికిత్సకు దాదాపు 9 గంటలకుపైగా సమయం పట్టింది. ఇందులో ప్రధానంగా కార్డియోథొరాసిక్, వాస్క్యులర్ సర్జన్ డాక్టర్ కె. అరుణ్, ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ అభినందన్, ఐసీయూ స్పెషలిస్టు డాక్టర్ జె.శ్రీనివాస్, ఎమర్జెన్సీ వైద్య నిపుణుడు డాక్టర్ జయశేఖర్, అనెస్థటిస్టులు డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ మహేష్, ఇంకా రీహాబిలిటేషన్ బృందం ఎంతో కష్టపడ్డారు. ప్రత్యేకమైన ఆపరేషన్ థియేటర్ సిబ్బంది, ఐసీయూ సిబ్బంది, నర్సులు సైతం అతడు కోలుకోవడానికి సహాపడ్డారు. వీరందరి సమిష్టి నైపుణ్యం, నిబద్ధత వల్లే శస్త్రచికిత్స పూర్తిగా విజయవంతం కావడం, రోగి వేగంగా కోలుకోవడం సాధ్యమైంది.

శస్త్రచికిత్స నుంచి కోలుకున్న తర్వాత రోగికి పల్మనరీ ఫంక్షన్ టెస్టు చేయగా, పూర్తి సంతృప్తికరమైన ఫలితాలు వచ్చాయి. అతడు ఎలాంటి ఇబ్బంది లేకుండా నడవడంతో పాటు తన పనులన్నీ చేసుకోగలుగుతున్నాడు.



# ఏఎన్ఎం ఎండి ఆసియా ఆకస్మిక మృతి పై ఆర్ బి ఎస్ కే సంతాపం..

కరీంనగర్, ఏప్రిల్ 13:(నేటినిజం ప్రతినిధి) ఆర్ బి ఎస్ కే దేవరకొండలో ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తున్న ఎండి. ఆసియా బేగం బ్రెయిన్ స్ట్రోక్ తో ఆకస్మిక మరణం పై తెలంగాణ ఆర్బీఎస్కె మెడికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ వలబోజు మోహన్ రావు అధ్యక్షుడు డాక్టర్ గుండా రవీందర్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కుమార్ కోశాధికారి డాక్టర్ దుర్గాప్రసాద్ తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేసి సంతాపాన్ని ప్రకటించారు.. . మృతురాలు ఆసియా బేగం కుటుంబానికి ప్రభుత్వం తరఫున పది లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఆర్బీఎస్కె లో పనిచేసే ఉద్యోగులందరికీ ఉద్యోగ భద్రత హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని గత ఎనిమిదేళ్ల నుండి కోరుచున్నా, గత ప్రభుత్వంస్పందించలేదన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వమైన ఆర్.బి.ఎస్.కె ప్రధాన సమస్యలను పరిష్కరించాలన్నారు.

# అగ్నిగుండం తొక్కిన భక్తులు

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 13: నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని యాదవ్ నగర్ లో వెలసిన శ్రీ వీరభద్ర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఇవాళ ఉదయం భక్తులు అగ్నిగుండం తొక్కారు. ఆలయం ఆవరణలో భక్తులు భగ మండుతున్న ఎర్రటి నిప్పుల కనికలపై నడుచుకుంటూ తమ భక్తిని చాటుకున్నారు.

అగ్నిగుండం తొక్కిన అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకుని మొుక్కులు చెల్లించుకున్నారు. అగ్నిగుండం కార్యక్రమం తర్వాత అర్చకులు శివయ్య, సంతోష్ ల ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం కనుల పండుగగా నిర్వహించారు . ఈ వేడుకలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకే భవిష్యత్తు లేదు.. ప్రజలకు ఏం గ్యారంటీ ఇస్తారు : ఏపీ మంత్రి పెద్దిరెడ్డి ఎద్దేవా

హైదరాబాద్, ఏప్రిల్ 13:టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడిపై ఏపీ మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మండిపడ్డారు. భవిష్యత్తుపై గ్యారంటీ లేకనే చంద్రబాబు పొత్తులు పెట్టుకున్నారని మంత్రి పెద్దిరెడ్డి విమర్శించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, దగ్గుబాటి పురంధేశ్వరి, నారా లోకేశ్ గతంలో ఏం చేశారో.. గెలిస్తే ఏం చేస్తారో ప్రజలకు చెప్పడం లేదని అన్నారు. కేవలం వైసీపీ అధినేత జగన్‌ను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

భవిష్యత్తు లేని చంద్రబాబు ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తాడా అని మంత్రి పెద్దిరెడ్డి విమర్శించారు. తెలంగాణలో ఓటుకు నోటు స్కాంలో దొరికిపోయి.. పదేండ్లు ఉమ్మడి రాజధానిగా ఉన్న హైదరాబాద్‌ను వదిలిపెట్టి రాత్రికి రాత్రే పారిపోయి ఆంధ్రాకు వచ్చారని ఎద్దేవా చేశారు. రెడ్ బుక్ అంటూ నారా లోకేశ్ బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని.. చిత్తూరు జిల్లాలో తన పేరే మొదటిది అని అంటున్నాడని తెలిపారు. నారా లోకేశ్ బెదిరింపులకు వైసీపీ శ్రేణులు భయపడవని స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో గెలిచినప్పుడు ఇచ్చిన 600 హామీల్లో ఏ ఒక్క హామీని కూడా చంద్రబాబు నెరవేర్చలేదని గుర్తుచేశారు. కానీ ఇప్పుడు మరోసారి సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను మభ్యపెట్టేందుకు రెడీ అయ్యాడని విమర్శించారు. 14 ఏండ్లు సీఎంగా పనిచేసిన చంద్రబాబు పాలనలో చెప్పుకోవడానికి ఏ ఒక్క పథకం అయినా ఉందా అని ప్రశ్నించారు. ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌కు మాత్రమే దక్కుతుందని అన్నారు.

చంద్రబాబు బీసీల ద్రోహి అని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ విమర్శించారు. తన హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్‌నూనికి తగ్గించారని అన్నారు. బీసీలకు ఉన్నత విద్యను దూరం చేశారని మండిపడ్డారు. కొడుకును ఎలా ముఖ్యమంత్రి చేయాలన్నదే బాబు ఆలోచన అని స్పష్టం చేశారు. చంద్రబాబు మాటాలేవన్నీ అబద్ధాలే అని విమర్శించారు.

# బైసాఖీ ఉత్సవాల్లో పాల్గొన్న సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్, ఎమ్మెల్యే తలసాని



హైదరాబాద్, ఏప్రిల్ 13: సిక్కులు ఎంతో గొప్పగా జరుపుకొనే పండుగ బైసాఖీ ఉత్సవం అని మాజీమంత్రి, సనత్ నగర్ ఓఎం తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఖల్సా స్థాపించిన రోజును పురస్కరించుకొని శనివారం అమీర్‌పేటలోని డీకే రోడ్డులో గల ఎంసీహెచ్ గ్రౌండ్‌లో సిక్కు సమాజ్ ఆధ్వర్యంలో 325 బైసాఖీ ఉత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌లు హాజరయ్యారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం వారిని గురుద్వార్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిక్కు సమాజానికి బైసాఖీ ఉత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి సంవత్సరం బైసాఖీ సందర్భంగా గురుద్వార్‌లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం, భారీ ఊరేగింపులు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు. బైసాఖీ ఉత్సవం సందర్భంగా అందరు ఒక చోటకు చేరి ఘనంగా జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గురుద్వార్ అధ్యక్షులు దర్శన్ సింగ్, జనరల్ సెక్రెటరీ సురేందర్ సింగ్, సభ్యులు సుమిత్ సింగ్, టిల్లు బాయ్, సురేందర్ సింగ్, బీఆర్ఎస్ నాయకులు కూతురు నర్సింహ, ప్రవీణ్ రెడ్డి, బలరాం పాల్గొన్నారు.

# భారత భాగవతాలు మన సంస్కృతి జీవనానికి మార్గదర్శకాలు

## -తెలుగు భాష మాధుర్యం పై సదస్సులో సాహితీవేత్త బడుగు శ్రీరాములు

చౌటుప్పల్ ఏప్రిల్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఉగాది పర్వదినం పురస్కరించుకొని శ్రీ పాలకూరల శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ లోని తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాలలో శ్రీమద్రాంధ్ర భారత పద్య కంఠస్థ పోటీలు, పద్య తరంగిణి, తెలుగు భాష మాధుర్యం పై సదస్సు



నిర్వహించారు. ప్రకృతిని ప్రేమిద్దాం ఉగాది పర్వదిన పరమార్ధం వివరణ కార్యక్రమం నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమకు పాఠశాల ప్రిన్సిపాల్ కే సరోజ అధ్యక్షత వహించారు. భావన ఋషి కళానికేతన్ వ్యవస్థాపక అధ్యక్షులు కళాకారులు సాహితీవేత్త బడుగు శ్రీరాములు ముఖ్య వక్తగా ప్రముఖ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన తెలుగు భారత భాగవతాలు మన సంస్కృతి జీవన మార్గదర్శకాలు అని అన్నారు. భారత ఆధ్యాత్మిక వైజ్ఞానిక సాంఘిక రాజకీయ సాంస్కృతి సాంప్రదాయాల సంపూర్ణ సంపూర్ణ జీవన చిత్రానమే మన భారత భాగవతాలు మన్నారు. ఈ ఉగాది పర్వదినమున తెలుగు భాషకు పట్టాభిషేకం చేద్దాం తెలుగు పరిమళాలను చేద్దాం అని పిలుపునిచ్చారు ప్రపంచంలోనే అన్ని భాషల కెల్లా తెలుగు అత్యంత మధురమైనది. విశ్వభాషల కెల్లా మధురమైనది మన తెలుగు భాష అన్నారు .ఈ కార్యక్రమం పోషకులు పిఎస్విజి ఫౌండేషన్ చైర్మన్ పాలకూర్ల మురళి గౌడ్ మాట్లాడుతూ భారత భాగవతాలలో మన జీవన ప్రస్థానంలోని అన్ని సమస్యలకు సమాధానాలు లభించునని అన్నారు. పద్య తరంగిణి విజేతలు కీర్తన, శివాని, పి స్రవంతి, పి అక్షయ, బి శ్రీజ, పి సుతికే, కల్పన ,కార్తీక, హేమ, మనస్వి, తెలుగు భాష తెలుగు భాష మాధుర్యం ఉపన్యాస పోటీలు విజేతలు నవ్యశ్రీ, శివమయి, శ్రీమద్వీత కంఠస్థ విజేతలు సిహెచ్ సింధు, అక్షిత, తన్మై, లక్ష్మి ప్రణతి, దేవి శ్రీ, స్రవంతి, మోక్షిత, భవాని లకు శ్రీ క్రోధినామ ఉగాది పురస్కారమును పాఠశాల ప్రిన్సిపాల్ కె సరోజ అందజేశారు.

# చింతమడకలో శ్రీరామనవమి వేడుకలు.. కేసీఆర్ దంపతులను ఆహ్వానించిన గ్రామస్తులు

సిద్దిపేట, ఏప్రిల్ 13: బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి స్వగ్రామం చింతమడకలో ఈ నెల 17వ తేదీన శ్రీరామనవమి వేడుకలను నిర్వహించనున్నారు. ఈ క్రమంలో సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకకు హాజరు కావాలని బీఆర్ఎస్ సీనియర్ నేత కల్వకుంట్ల వంశీధర్ రావు కేసీఆర్ దంపతులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆహ్వాన పత్రాన్ని కేసీఆర్‌కు అందజేశారు. కేసీఆర్‌ను కలిసిన వారిలో చింతమడక గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి గతంలో కంటే ఎక్కువ సీట్లే వస్తాయి.. ఆ రెండు రాష్ట్రాల్లో అద్భుతమైన విజయం : చిదంబరం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13:రానున్న లోక్‌సభ ఎన్నికల్లో విజయావకాశాల గురించి సీనియర్ కాంగ్రెస్ నేత పి. చిదంబరం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తమ పార్టీ గత లోక్‌సభ ఎన్నికల కంటే ఎక్కువ సీట్లే ఈ ఎన్నికల్లో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో 'ఇండియా' కూటమి అద్భుతమైన విజయాన్ని సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం ఉదయం పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో చిదంబరం మాట్లాడుతూ.. 'నేను అన్ని రాష్ట్రాల గురించి మాట్లాడలేను. కానీ తమిళనాడులో ఇండియా కూటమి తిరుగులేని విజయాన్ని నమోదు చేస్తుందని నేను గట్టిగా నమ్ముతున్నాను. కేరళలో యూడీఎఫ్, ఎల్‌డీఎఫ్ ఫ్రంట్ 20 సీట్లను గెలుస్తాయి. అక్కడ బీజేపీ ఒక్కసీటు కూడా గెలవకపోవచ్చు. ఇక కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజాదరణ పొందాయి. 2019 కంటే కాంగ్రెస్‌కు ఈసారి ఎక్కువ సీట్లే వస్తాయి' అని చిదంబరం చెప్పుకొచ్చారు. ఈ సారి కాంగ్రెస్ పార్టీ మెరుగైన పనితీరును కనబరుస్తుందని అన్నారు. హర్యానా, ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్, ఢిల్లీలో 'ఇండియా' కూటమికి మంచి ఫలితాలు వస్తాయని ఆయన పేర్కొన్నారు. కాగా, 2019 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 52 సీట్లు గెలుచుకున్న విషయం తెలిసిందే.

# కడియం శ్రీహరిపై మందకృష్ణ మాదిగ మరోసారి ఫైర్.. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్

వరంగల్, ఏప్రిల్ 13: స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మరోసారి మండిపడ్డారు. మాటిమాటికి విలువల గురించి మాట్లాడే కడియం శ్రీహరిని సూటిగా ప్రశ్నిస్తున్నాను. శ్రీహరికి విలువలు ఉంటే, విలువలతో కూడిన రాజకీయాలు చేయదలచుకుంటే స్టేషన్ ఘన్‌పూర్‌లో ఏ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యేగా గెలిచావో ఆ పదవికి ముందు రాజీనామా చేయాలని మందకృష్ణ డిమాండ్ చేశారు. ఆ తర్వాతనే విలువల గురించి మాట్లాడాలని కడియం శ్రీహరికి మందకృష్ణ సూచించారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మాదిగలు ఓటేయెుద్దని మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో 70 లక్షలకు పైగా ఉన్న మాదిగలకు ఒక్క లోక్‌సభ సీటు కేటాయించకుండా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని ధ్వజమెత్తారు. ఈ నెల 16 వరకు వేచి చూస్తామని, ఆతర్వాత 'గోబ్యాక్ కాంగ్రెస్' నినాదం ఎత్తుకుంటామని స్పష్టం చేశారు. ఆ పార్టీపై రాష్ట్రవ్యాప్త ఉద్యమాలు నిర్వహిస్తామని, తమతో బీసీ, మైనార్టీలు కూడా కలిసి రావాలని కోరారు. వర్గీకరణకు మద్దతు ఇవ్వని కాంగ్రెస్.. మాదిగలకు ఏదో చేస్తుందన్న నమ్మకం లేదని, పార్లమెంట్‌లో తమ గళాన్ని వినిపించేందుకు ఒక్క ఎంపీకి అవకాశం ఇవ్వనప్పుడు ఆ పార్టీకి ఎందుకు ఓట్లేయాలని ప్రశ్నించారు.

# రేవంత్‌కు ధన సేకరణ మీద ఉన్నంత ధ్యాస.. ధాన్యం సేకరణ మీద లేదు : మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 13: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన సేకరణ మీద ఉన్నంత ధ్యాస.. ధాన్యం సేకరణ మీద లేదు అని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి విమర్శించారు. రూ. 1450 కోట్ల వడ్ల కుంభకోణం జరిగిందని ఆయన ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.

ఐఎన్‌సీ అంటే ఇండియన్ నేషనల్ కరప్షన్ పార్టీ అని మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డిది స్కీమ్‌ల పాలన కాదు అని స్కామ్‌ల పాలన అని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్ 7,429 కొనుగోలు కేంద్రాలు పెడితే.. ఇప్పుడు రేవంత్ రెడ్డి 5 వేల దాకా మాత్రమే పెట్టారు. దీంతో రైతులు ఆగమై పోతున్నారు. ధన సేకరణ మీద పెట్టిన దృష్టి ధాన్యం సేకరణ మీద కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టడం లేదు. కాంగ్రెస్ అంటేనే కరప్షన్ పార్టీ. ఫాదర్ ఆఫ్ ద కరప్షన్ పార్టీ ఏదంటే అది కాంగ్రెస్ పార్టీనే అని జీవన్ రెడ్డి ధ్వజమెత్తారు.

కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి 420 స్కీములు డిసెంబర్ 9 కే ఇస్తామని చెప్పి డైవర్ట్ చేస్తున్నాడు. ఇప్పుడు ఇంకో 25 పథకాలు ఇస్తామని



అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ పథకాలు మరిచిపోయేలా రేవంత్ చేష్టలు ఉన్నాయి. రాహుల్ గాంధీ,రేవంత్ రెడ్డి పేరిట ఆర్ఆర్ టాక్స్ వసూలు చేస్తున్నారు. కాంగ్రెస్ హయాంలో 1450 కోట్ల వడ్ల కుంభకోణం జరిగింది. 35 లక్షల మెట్రిక్ టన్నులు అమ్ముకున్నారు. రూ. 2183 మద్దతు ధర ఉంటే రూ. 1900 కే అమ్మారు. ఎమ్మెస్పీ కంటే తక్కువ ధరకు అమ్మారు. ఈ గ్లోబల్ టెండర్లు ఆంధ్రవాళ్లకు వచ్చినయి. ఈ గ్లోబల్ టెండర్లలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల వాటా ఎంతో చెప్పాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు.

ఈ వడ్ల స్కామ్ మీద సీబీఐ, ఈడీ సుమోటోగా కేసు నమోదు చేసి ఎంక్వయిరీ వేయాలన్నారు జీవన్ రెడ్డి. దీని మీద మేం కూడా సీబీఐ ,ఈడీకి లెటర్ రాస్తామన్నారు. బీజేపీ కూడా దీని మీద నోరు మెదపడం లేదు బీజేపీ వాళ్ళ వాటా కూడా ఎంతో చెప్పాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో ప్రతి ఊరిలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వడ్లు కొన్నాం. కానీ రేవంత్ రెడ్డి రౌడీయిజం చేస్తున్నారు. ఈ రాష్ట్రంలో, దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతోంది. హస్తం అంటే అవినీతి నేస్తం అని జీవన్ రెడ్డి మండిపడ్డారు

# 400 స్థానాలతో మూడోసారి మోదీ ప్రభుత్వాన్ని ఏర్పాటు తథ్యం

**-కాంగ్రెస్ టీంకు ప్లేయర్స్ కూడా దొరకడం లేదు**
**-బీఆర్ఎస్ టీం సభ్యులున్నా నిరాశ, నిస్పృహల్లో ఉన్నారు**
**-అతి తక్కువ వ్యవధిలో కాంగ్రెస్ పై తీవ్రమైన ప్రజావ్యతిరేకత**
**-కరీంనగర్ ప్రజలకు కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ చేసిందేమిటి**
**-కరీంనగర్ లో బీజేపీని బంపర్ మెజారిటీతో గెలిపించాలి**
**-బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్**



కరీంనగర్, ఏప్రిల్ 13:(నేటినిజం ప్రతినిధి) కరీంనగర్ లోని రాజశ్రీ గార్డెన్ లో శనివారం జరిగిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ స్థాయి నాయకులతో బూత్ విజయ సంకల్ప్ అభియాన్ సమావేశంలో బండి సంజయ్ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై నిప్పులు చెరిగారు. ఈ సమావేశానికి బండి సంజయ్ తో పాటు ముఖ్య అతిథిగా పార్టీ జాతీయ సంస్థాగత సహ ప్రధాన కార్యదర్శి శివ ప్రకాశ్ జీ హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ దేశంలో మాదిరిగానే రాష్ట్ర రాజకీయాల్లోనూ తెలంగాణ పొలిటికల్ లీగ్ (టీపీఎల్) ఆట మొదలైందన్నారు. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో నాతోసహా 17 మంది సభ్యుల టీం బరిలోకి దిగామని, అటువైపు కాంగ్రెస్, బీఆర్ఎస్ గుంట నక్కల టీంలు బరిలో దిగాయని, వేర్వేరుగా బీజేపీని ఓడించడం సాధ్యం కాదని అన్నారు. చీకటి ఒప్పందాలతో ఆ రెండు పార్టీలు ఒక్కటయ్యాయని, అయినప్పటికీ ఆ రెండు పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించి టీపీఎల్ కప్ ను గెలవబోతున్నామన్నారు. మోదీకి గిఫ్ట్ ఇవ్వబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అతి తక్కువ వ్యవధిలో అత్యంత ప్రజావ్యతిరేకత ఎదుర్కొన్న ఏకైక పార్టీ కాంగ్రెస్సేనని వ్యాఖ్యానించారు. రైతులంతా కొనుగోలు కేంద్రాల వద్ద వడ్ల రాశులు పోసినా ఎవరూ కొనేనాథుడే లేరన్నారు. తాలు, తరుగు పేరుతో దోచుకునేందుకు దళారులు సిద్ధమైనా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రైతులను మోసం చేస్తే మిల్లర్ల, వ్యాపారుల లైసెన్స్ రద్దు చేస్తామని చెబుతున్న ప్రభుత్వం వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని హామీలిచ్చి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ లైసెన్స్ ను కూడా ప్రజలు రద్దు చేయబోతున్నారని అన్నారు. ఇంత పెద్ద ఎత్తున హాజరైన కార్యకర్తలను చూస్తే జోష్ వస్తోందని, నన్ను ఓడించడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుట్ర చేస్తున్నాయన్నారు. అందులో భాగంగానే నన్ను అప్రదిష్టపాల్జేసేందుకు దుష్ప్రచారం చేస్తున్నారని, వాళ్లెన్ని కుట్రలు చేసినా జనం పట్టించుకోరన్నారు. దేశమంతా క్రికెట్ లో ఐపీఎల్ జోష్ నడుస్తోందని, క్రికెట్లోనే కాదన్నారు. రాజకీయాల్లో కూడా ఐపీఎల్ మ్యాచ్ నడుస్తోందని, ఇండియా పొలిటికల్ లీగ్ మ్యాచ్ నడుస్తోందని, నరేంద్రమోదీ ఆధ్వర్యంలో బీజేపీ టీం బరిలో నిలిచిందని తెలిపారు. అటువైపు ఐఎన్డీ కూటమి టీం బరిలో ఉందని, గుంట నక్కల పార్టీలన్నీ ఒక్కటై కూటమిగా బరిలో దిగిందన్నారు. ఆ కూటమిని మోదీ టీం చిత్తు చిత్తుగా ఓడించి 400 పాయింట్లతో కప్ గెలవబోతుందన్నారు. దేశంలో ముచ్చటిగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నామని స్పష్టం చేశారు. తెలంగాణలో కూడా తెలంగాణ ప్రీమియర్ లీగ్ (టీపీఎల్) గేమ్ ప్రారంభమైంది. ఇందులో కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ టీం బరిలో దిగిందని, అటువైపు కాంగ్రెస్, బీఆర్ఎస్ గుంట నక్కల టీంలు పోటీ పడుతున్నాయన్నారు. ఈ గేమ్ లో కిషన్ రెడ్డి టీంలో నేను, డీకే అరుణ, ధర్మపురి అరవింద్, ఈటల రాజేందర్, రఘునందన్ రావు, మాధవీలత, గోమాస శ్రీనివాస్, కొండా వెంకటేశ్వర్ రెడ్డి, బీబీ పాటిల్, సైదిరెడ్డి, వినోద్ రావు, బూర నర్సయ్యగౌడ్, నగేశ్, భరత్ సహా 17 మంది ఉన్నామని, మ్యాచ్ జోరుగా నడుస్తోందన్నారు. కానీ కాంగ్రెస్ కు ఇంకా ఆటగాళ్లే దొరకడం లేదన్నారు. బీఆర్ఎస్ టీం సభ్యులున్నా నిరాశ, నిస్పృహల్లో ఉన్నారని, కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ టీం అత్యధిక మెజారిటీతో ఐపీఎల్ కప్ గెలవబోతున్నామన్నారు.

రాష్ట్రంలో అతి తక్కువ వ్యవధిలో ప్రజా వ్యతిరేకత చురగొన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని ఎద్దేవా చేశారు. వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని మోసం చేశారని, ప్రజలు కాంగ్రెస్ పై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, రైతులు అరిగోస పడుతున్నారన్నారు. మొన్నటిదాకా పంట నష్టపోయి బాధపడ్డారని, ఇప్పుడు వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రాశులు పోసినా కొనే నాధుడు లేక అల్లాడుతున్నారన్నారు. తాలు, తరుగు, తేమ పేరుతో దోచుకునేందుకు దళారులు సిద్ధమైనా సర్కార్ పట్టించుకోవడం లేదన్నారు. వడ్లకు కనీస మద్దతు ధరతోపాటు క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ ఇస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన కాంగ్రెస్ మొండి చేయి చూపుతోందన్నారు. తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా వడ్లు కొంటామని మోసం చేశారన్నారు. రూ.3 లక్షల వడ్డీలేని రుణం ఇస్తామని దగా చేసిందని, రూ.2 లక్షల రుణమాఫీ చేయకపోవడంతో రైతులను బ్యాంకర్లు డిఫాల్టర్లుగా ప్రకటించాయన్నారు. రైతులకు అప్పులు కూడా పుట్టడం లేదని, రైతులు బతికేదెలా అని నిలదేశారు. మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు నెల నెలా రూ.2,500లు ఇస్తామని హామీ ఇచ్చారని, వృద్దులకు రూ.4 వేల పెన్షన్, ఇల్లులేని వాళ్లందరికీ జాగాతో పాటు రూ.5 లక్షల నగదు సాయం, విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు, రైతులకు ఎకరాకు రూ.15 వేల భరోసా హామీలు నేరవేర్చలేదని మండిపడ్డారు.

హామీలపై ప్రశ్నిస్తే కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ఒక్కటై తనపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. కరీంనగర్ నుండి వరంగల్, ఎల్కతుర్తి నుండి సిద్దిపేట రోడ్ల విస్తరణ సహా కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం రూ.12 వేల కోట్లకుపైగా తీసుకొస్తే తాను చేశానని బీఆర్ఎస్ ప్రచారం చేస్తుందన్నారు. ఎంపీగా ఉన్నప్పుడే నిధులు తీసుకొచ్చి ప్రధానితో జాతీయ రహదారుల విస్తరణ పనులు ప్రారంభిస్తే, తన వల్లే అయ్యిందని బీఆర్ఎస్ అభ్యర్థి ప్రచారం చేసుకుంటున్నాడని విమర్శించారు. కరీంనగర్ ఆర్వోబీ నిర్మాణానికి నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులియ్యకుంటే, కొత్తగా వచ్చి సేత బంధన్ స్కీం నుండి కేంద్రం నుండి మొత్తం నిధులు తీసుకొచ్చి ఆర్వోబీ పనులు చేపడుతుంటే సిగ్గు లేకుండా బీఆర్ఎస్ నేతలు కొబ్బరికాయ కొడుతున్నారని అన్నారు. తెలంగాణ మొత్తానికి సీఆర్ఐఎఫ్ నిధులు ఎన్ని వచ్చాయో, అందులో సగానికిపైగా నిధులు కరీంనగర్ కే తీసుకొచ్చిన ఘనత తనదే అన్నారు. స్మార్ట్ సిటీ నిధులను కేసీఆర్ ప్రభుత్వం దారి మళ్లిస్తే, నిలదీశానని, లేఖలు రాసి మళ్లీ ఆ నిధులను జమ చేయించానన్నారు. కరీంనగర్ ప్రజలు ఆశీర్వదించి తనను ఎంపీగా గెలిపిస్తే, కేసీఆర్ రాక్షస ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు రాష్ట్రమంతా తిరిగి ప్రజల పక్షాన పోరాడడన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఓడిపోయిందంటే బీజేపీ చేసిన పోరాటాల ఘనతే అన్నారు. నా గుండెలో స్టంట్ ఉన్నా రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులు, మహిళల పక్షాన ఉద్యమాలు చేశాన్నారు. 1600 కిలోమీటర్లు పాదయాత్ర చేసిన కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలిచానని, నిరుద్యోలు, ఉద్యోగుల పక్షాన కొట్లాడితే తనపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపినా ఏనాడూ భయపడలేదన్నారు. హిందూ సమాజంపట్ల నిర్లక్ష్యం వహిస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు బుద్ది చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కరీంనగర్ ఎంపీగా గెలిపిస్తే, మోదీకి నా ఓటేసి ప్రధానిని మళ్లీ చేసుకుందామని, కార్యకర్తలంతా ఈ విషయాన్ని ఇంటింటికీ తీసుకెళ్లి, బీజేపీని అత్యధికంగా గెలిపించాలని పిలుపునిచ్చారు.

## ఓటుకు ఓటు కేసులో ఎవరు సుపారి ఇచ్చారు..

**-ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని సూటిగా ప్రశ్నించిన రాణి రుద్రమ**

హైదరాబాద్ ఏప్రిల్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్); ఐదుస్థానాల్లో గెలిచేందుకు సుపారీ ఇచ్చారని సీఎం అన్నారని.. ఓటుకు ఓటు కేసులో ఎవరు సుపారి ఇచ్చారు.. ఎవరు తీసుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని బీజేపీ నాయకురాలు రాణి రుద్రమ ప్రశ్నించారు. ఓటుకు నోటు కేసులో ఇరుక్కున్న వ్యక్తి ఇవాళ సీఎం అయ్యారని.. అసలు సుపారీ ఇచ్చింది ఎవరో అందరికీ తెలుసునన్నారు. సుపరిపాలన అంటేనే బీజేపీదని.. కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు సుపారి ఇవ్వాల్సిన అవసరం ఏముందని నిలదీశారు. ఓ టీవీ ఛానల్ ఇంటర్వ్యూలో సీఎం రేవంత్ చిత్ర విచిత్ర వ్యాఖ్యలు చేశారని.. జాతీయ స్థాయి రాజకీయాలపై ఆయనకు అవగాహన లేదని అర్థమవుతోందన్నారు. పాక్‌కు వెళ్లి పోటీ చేయాల్సిన అవసరం కాంగ్రెస్‌కు అవసరమని.. తమకు కాదన్నారు. నిరాశ నిస్పృహల్లో కాంగ్రెస్ ఉందని.. కాంగ్రెస్‌కు పాక్‌పై ప్రేమ బాగా పుట్టుకొస్తున్నట్లు ఉందన్నారు. బీజేపీకి 400 సీట్లు వస్తే రేవంత్‌కు పాక్ టికెట్‌తో పాటు పింఛన్ వచ్చే ఏర్పాటు చేస్తామన్నారు. కాంగ్రెస్ డీఎన్ఏ పాకిస్థాన్ అని.. నెహ్రూ నుంచి రాహుల్ వరకు అందరికీ పాక్‌పై ప్రేమ ఉందన్నారు. వాళ్లను పాక్‌కు తీసుకెళ్లాలని.. ఉన్న 40 సీట్లు కాపాడుకోవాలని.. అవి కాపాడుకుంటే కాంగ్రెస్ వాళ్లే గొప్పోళ్లు అన్నారు. దేశ ఆర్థిక స్థితిగతులపై శ్వేతపత్రం రిలీజ్ చేసిన ఘనత బీజేపీదని.. సీఎం రేవంత్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకుని మాడాలని హితవు పలికారు. అధికారంలోకి వచ్చి 120 రోజులు కాలేదని.. రాహుల్ జేబు దొంగ అని చెప్పాడన్నారు. దేశంలో జీరో కరప్షన్ కోసం.. బీజేపీ ప్రయత్నిస్తోంది.. అవినీతి చేస్తే ఎవరినీ వదలబోమన్నారు. అవినీతి లెక్కల్లో.. ఓటుకు నోటు కేసు వస్తుంది కాబట్టే.. రేవంత్‌కు భయం మొదలైందన్నారు. అందుకే అవినీతి అంశాన్ని ఎత్తుకున్న తమపై రాజకీయం కోసం మాత్రమే ఈ అంశాన్ని ఎత్తుకున్నారని విమర్శించారు.

# మండల్ సిఫార్సులను అమలు చేయాల్సిందే

**-లేదంటే ఎన్నికల్లో బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదు**
**- మండల్ వర్ధంతి సభలో జాజుల శ్రీనివాస్ గౌడ్**



హైదరాబాద్, ఏప్రిల్ 13:బీసీల సమస్త సమగ్ర అభివృద్ధి కోసం తీసుకువచ్చిన మండల సిఫార్సులను గత 32 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం అమలు చేయకుండా తొక్కి పెట్టిందని, ఇకనైనా అమలు చేయకుంటే ప్రస్తుతం జరిగే లోక్సభ ఎన్నికల్లో బీసీల ఆగ్రహానికి కేంద్ర ప్రభుత్వం రాజకీయంగా బారి మూల్యం చెల్లించక తప్పదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. శనివారం హైదరాబాదులోని బీసీ ఫెడరేషన్ రాష్ట్ర కార్యాలయంలో, బీసీ రిజర్వేషన్లకు ఆధ్యులు, బీసీలకు ఆరాధ్యులు... అయినటువంటి బిందేశ్వర ప్రసాద్ మండల్ 42వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు . ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల ప్రదాత బీహార్ మాజీ ముఖ్యమంత్రి బీపీ మండల్ తన జీవితాంతం బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగు నింపడం కోసం కృషి చేశారని, బిపి మండల్ త్యాగం బీసీ సమాజం ఎప్పటికీ మరువబోదని ఆయన అన్నారు. బీసీల సామాజిక స్థితిగతులపై బీపీ మండల్ నేతృత్వంలోని మండల్ కమిషన్ దేశమంతా పర్యటించి సకల బీసీల సమస్యలను మండల్ ఒక నివేదిక తయారు చేసి కేంద్ర ప్రభుత్వానికి అందజేసినప్పటికీ నేటికీ అవి నెరవేర్చకపోవడం చాలా అన్యాయం అన్నారు. బీసీల విద్యా ఉద్యోగ ఆర్థిక సామాజిక రాజకీయ రంగాలలో జనాభా దామషా ప్రకారం రాజ్యాంగబద్ధమైన వాటా దక్కాలని దేశంలో వచ్చినటువంటి మండల్ కమిషన్ సిఫార్సులను గత 32 సంవత్సరాలుగా అమలు చేయకుండా తొక్కి పెట్టారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బీసీలకు విద్య ఉద్యోగాల్లో ఆర్థిక రాజకీయ సామాజిక రంగాల్లో బీసీల వాటా అమలు చేయడానికి తక్షణమే మండల కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మండల్ కమిషన్ సిఫార్సు అమలు చేస్తామని జాతీయ పార్టీలు,అలాగే ప్రాంతీయ పార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టోలో స్పష్టంగా పేర్కొనాలని లేకుంటే ఈ లోక్సభ ఎన్నికల్లో బీసీల అగ్రహానికి, రాజకీయ పార్టీలు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. బీసీ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర్ మాట్లాడుతూ బీపీ మండల్ కు భారతరత్న అవార్డు ప్రకటించాలని వారి విగ్రహాన్ని పార్లమెంట్లో నెలకొల్పాలని జాతీయ ప్రాజెక్టులకు మండల పేరు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మాదేశి రాజేందర్ మహేష్ వీరారు మల్లికార్జున గౌడ్ భాస్కర్ వెంకటేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ అందుకున్న గ్లోబల్ స్టార్ రామ్ చరణ్

హైదరాబాద్, ఏప్రిల్ 13:గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ డాక్టరేట్ అందుకున్నారు. తమిళనాడుకు చెందిన వేల్స్ యూనివర్శిటీ శనివారం నిర్వహించిన స్నాతకోత్సవం సందర్భంగా.. ముఖ్య అతిథిగా వచ్చిన ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ టీజీ సీతారాం రామ్ చరణ్‌కు గౌరవ డాక్టరేట్ సర్టిఫికెట్‌ను ప్రదానం చేశారు. దీంతో టాలీవుడ్ యాక్టర్‌గా చిన్న వయసులోనే డాక్టరేట్ అందుకున్న వ్యక్తిగా రామ్ చరణ్(39) నిలిచాడు. ఇక చరణ్‌కు ఈ అరుదైన గౌరవం దక్కడంతో ఆయన అభిమానులు ఫుల్ జోష్ లో ఉన్నారు. ఎక్స్ వేదికగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అంతకుముందు ఈ వేడుకకు హాజరు కావడానికి రామ్ చరణ్ చెన్నై చేరుకున్న విషయం తెలిసిందే. చరణ్ తో పాటు ఆయన భార్య ఉపాసన, కూతురు క్లీంకార కూడా చెన్నైకి వెళ్లారు.

# మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**- ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కదారి రాములు**



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 13:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ జీవో నంబర్ 11 ప్రకారం పిఆర్సీ ఏరియాస్ జీతం ఆరు నెలల 6 వెంటనే చెల్లించాలని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, పనికి సమాన వేతనం 26 వేల వేతనం ఇవ్వాలని తెలిపారు. ప్రమాద బీమా సౌకర్యం, హెల్త్ కార్డులు ఇవ్వాలని పేర్కొన్నారు. గత ప్రభుత్వం లో ఎన్నో ధర్నాలు చేసి కమిషనర్ కి వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ ఎలాంటి స్పందన లేదన్నారు. ఆగిపోయిన ఏరి యాస్ జీతం ఆరోనెల నెలల వేతనం చెల్లించాలని అన్నారు. కార్మికులు ఉన్నత స్థాయిలో నిధులు నిర్వహిస్తు న్నారని, వారి సమస్యలు పరిష్కరిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవలక్ష్మి, రాజేశ్వరి, కార్మికులు పాల్గొన్నారు.

# గంజాయి అమ్ముతున్న నిందితుల అరెస్ట్




**-కిలో 270 గ్రాముల గంజాయి సీజ్**
**-గంజాయి సేవింపు, రవాణా, విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు**
**-వేములవాడ డివీస్పీ నాగేంద్రచారి**

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 13:(నేటినిజం ప్రతినిధి): గంజాయి అమ్ముతున్న నిందితులను శనివారం అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి కిలో 270 గ్రాముల గంజాయి సీజ్ చేసినట్లు వేములవాడ డిఎస్పీ నాగేంద్రచారి తెలిపారు. వేములవాడ రూరల్ సర్కిల్ కార్యాలయంలో గంజాయి నిందుతులకు సంబంధించిన అరెస్ట్ వివరాలను డిఎస్పీ వెల్లడించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఏప్రిల్ 12న సాయంత్రం సుమారు 3.30 గంటల సమయంలో వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగాయపల్లి గ్రామం శివారులో రైతు వేదిక వెనుకాల నిషేధిత గంజాయిని అమ్ముతున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతి తన సిబ్బందితో అక్కడికి వెళ్లగా, అక్కడ ఉన్న ఇద్దరు నిందితులు పోలీస్ వాహనాన్ని చూసి పారిపోవుటకు ప్రయత్నంచగా వెంటేనే ఎస్ఐ తన సిబ్బందితో వారిని వెబడించి, పట్టుకున్నట్లు పేర్కొన్నారు. వారి నుండి వివరాలు సేకరించగా మంచిర్యాల జిల్లా అల్లూరి సీతారాంనగర్ కు చెందిన పరిగిపండ్ల అన్వేష్ అలయాస్ బన్నీ ప్రస్తుతం వేములవాడ పట్టణం శాస్త్రి నగర్ లో ఉంటున్నాడని, వేములవాడ పట్టణం సుభాష్ నగర్ కి చెందిన మర్రిపల్లి సురేష్ లుగా గుర్తించడం జరిగిందన్నారు. వారి వద్ద ఉన్న బ్యాగ్ ఓపెన్ చేయగా టేప్ తో చుట్టబడిన గంజాయి ప్యాకెట్ పట్టుబడినట్లు తెలిపారు. 1 కిలో 270 గ్రాముల గంజాయిని సీజ్ చేసి, వారిని అదుపులోకి తీసుకొని విచారించగా, గతంలో గంజాయి వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ లో ఐస్ క్రీమ్ బండి నడిపే శ్యామ్ దివాకర్, కుమ్మరి మల్లికార్జున్, భానుల వద్ద కొనుగోలు చేసి, గంజాయి తాగడానికి అలవాటు పడి, వాళ్ళ దగ్గర గంజాయి కొని అమ్మగా వచ్చే డబ్బులతో బ్రతకావచ్చు అనే ఉద్దేశ్యంతో గంజాయి తాగుడుకు అలవాటు పడిన వేములవాడలోని సుబాష్ నగర్ కి చెందిన భూమేష్, అంబేడ్కర్ నగర్ కి చెందిన సచిన్ మరియు అగ్రహారంకి చెందిన సాయిలకు అమ్మేవారని పేర్కొన్నారు. శ్యామ్ దివాకర్, కుమ్మరి మల్లికార్జున్, భాను, భూమేష్, సచిన్, సాయిలు పరారీలో ఉన్నారని, వారిని త్వరలో పట్టుకోవడం జరుగుతుంది అన్నారు. జిల్లాలో గంజాయి నిర్మూలనకు పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని, గంజాయి నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని, గంజాయి కొన్న, సేవించిన,రవాణా చేసిన,విక్రయించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో గంజాయ కి సంబంధించిన సమాచారం సబంధిత పోలీస్ వారికి లేదా, డయల్ 100కి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతున్నారు. ఈ సమావేశంలో రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్సై మారుతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొట్లాడి తెలంగాణ సాధించి అధికారమిస్తే...తెలివిలేనోళ్లంటావా?

**-తెలంగాణ సొమ్మును దోచుకుని తెలివిలేనోళ్లంటావా**
**-తెలంగాణ ప్రజలారా... బీఆర్ఎస్ ఓడించండి**
**-కేటీఆర్ పై విరుచుకుపడ్డ బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్**


కరీంనగర్, ఏప్రిల్ 13:(నేటినిజం ప్రతినిధి) తెలంగాణ ప్రజలకంటే ఆంధ్రోళ్లు తెలివైన వాళ్లంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ భగ్గుమన్నారు. కరీంనగర్ లోని 21వ వార్డు బాలాజీనగర్ లో డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. తాగడానికి నీళ్లు లేక, అస్తవ్యస్తమైన డ్రైనేజీతో ఇబ్బంది పడుతున్న బాలాజీ నగర్ ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు

బాలాజీ నగర్ పాకిస్తాన్ లో ఉందా? బంగ్లాదేశ్ లో ఉందా? ... ఇది కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోనిదే.. ఇక్కడికి నీళ్లు రావు... మరి మిషన్ భగీరథ ఏమైంది? కమీషన్ల కోసం మిషన్ భగీరథ పేరుతో పైపులు వేసిర్రు తప్ప... ఎవ్వరికైనా నీళ్ళు ఇచ్చారా? .... కరీంనగర్ కార్పొరేషన్ లోనే ఉన్న బాలాజీనగర్ కే నీళ్లు రాకపోతే... ఇక తండాల, గ్రామల పరిస్థితి ఎట్లుందో అర్థం చేసుకోండి.. పన్నులు కట్టించుకుంటారు? నీళ్లు ఇవ్వరా?... నీళ్లు ఇచ్చేదాకా వెంటపడతా....

మా తెలంగాణోళ్లకు తెలివి లేదా? సిగ్గుండాలే...మా తెలంగాణ ప్రజలకు తెలివిలేదు కాబట్టే తెలంగాణ కోసం ఉద్యమం చేసి 14 వందల మంది బలిదానమయ్యారా? మా తెలంగాణ వాళ్లకు తెలివి లేదు కాబట్టే తెలంగాణ సాధించుకున్నమా?.... మా తెలంగాణోళ్లకు తెలివి లేదు కాబట్టే మీకు అధికారం కట్టబెట్టామా? మా తెలంగాణ ఉద్యోగులు తెలివిలేకనే సకల జనుల సమ్మె చేశారా?

సిగ్గులేని పార్టీ బీఆర్ఎస్... తెలంగాణ ప్రజల ఓట్లు వేస్తేనే మీ అయ్య సీఎం అయ్యిండు... అమెరికాలో చిప్పలు కడుక్కునే నువ్వు మంత్రి అయినవ్. నీ చెల్లి ఎంపీ, ఎమ్మెల్సీ అయ్యింది... తెలంగాణ కోసం కొట్లాడి వందలాది మంది బలిదానమై తెలంగాణ సాధించి నీకు అధికారమిస్తే.... వేల కోట్లు దోచుకున్న మీ కుటుంబం తెలంగాణ ప్రజలకు ఇచ్చిన బిరుదు 'తెలంగాణోళ్లకు తెలివి లేదని అంటవా?"...

బీఆర్ఎస్ కార్యకర్తలారా... మీరు నిజంగా తెలంగాణ వాదులైతే... మీలో తెలంగాణ రక్తమే ప్రవహిస్తే క్విట్ బీఆర్ఎస్.... ఆ పార్టీని వదిలి బయటకు రండి... తెలంగాణ ప్రజలను అవమానించిన కేసీఆర్, కేటీఆర్ తెలంగాణలో ఓటు అడిగే హక్కు బీఆర్ఎస్ కు లేదు? కేసీఆర్ కుటుంబానికి అసలే లేదు.. ఇంత అహంకారమా? అధికారం పోయినంక మైండ్ దొబ్బినట్లుంది. ఏది పడితే అది వాగుతున్నరు? తెలంగాణ సమాజమంతా ఆలోచించాలి?..నేను ఈడీ, సీబీఐ అధికారిని కాదు.. కవితను ఎందుకు అరెస్ట్ చేశారో? ఏ ఆధారాలున్నాయో ఈడీ, సీబీఐని అడగండి?ఫోన్ ట్యాపింగ్ పై మీడియా అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ?. ఫోన్ ట్యాపింగ్ చేసింది వాస్తవం. దీనిపై బాధ్యులైన నేతలను ఎందుకు అరెస్ట్ చేయరు. ఈ రాచమర్యాదలేంది? పట్టుకుని జైల్లో వేసి ఊచలు లెక్కపెట్టించాలి. అంతే తప్ప ఫోన్ ట్యాపింగ్ తో ఒకరు, కాళేశ్వరం పేరుతో ఇంకొకరు డ్రామాలాడుతూ ప్రజా సమస్యలను దారి మళ్లిస్తున్నరు.. మా ఎజెండా ప్రజా సమస్యలే? ఈ రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలని తెలంగాణ ప్రజలను కోరుతున్నా?



ఎమ్మెల్యేగా పోటీ చేసి ఎంపీగా ఎందుకు పోటీ చేస్తున్నారంటూ వినోద్ కుమార్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ.....'నా ఇష్టం.. ఎక్కడైనా పోటీ చేయొచ్చు.. ఎమ్మెల్యేగా పోటీ చేస్తా.. ఎంపీగా పోటీ చేసే హక్కు నాకుంది. ప్రజాస్వామ్యంలో ఎవరైనా ఎక్కడైనా పోటీ చేయొచ్చు. ఆయనెవరు అడగడానికి? దమ్ముంటే స్మార్ట్ సిటీ నిధుల్లో అవకతవకలపై కేసీఆర్ ను ఎందుకు నిలదీయలేదో అపర మేధావి చెప్పాలి....'

# గృహ ప్రవేశానికి హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



ఖమ్మం, ఏప్రిల్ 13: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం పట్టణ కేంద్రంలో కోసూరి సైదారావు శైలజ దంపతుల నూతన గృహ ప్రవేశ వేడుక కార్యక్రమంలో పాల్గొని సైదారావు శైలజ దంపతులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర మార్కెఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి, వైరా మున్సిపల్ చైర్మన్ సూతగాని జైపాల్, ఇండో కత్తర్ మేనేజింగ్ డైరెక్టర్ పోలిశెట్టి గిరి, వైరా మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు గుమ్మా రోశయ్య, కొణిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, సొసైటీ చైర్మన్ వైస్ చైర్మన్ నెల్లూరి రమేష్, సంపెట రవి గౌడ్, నాయకులు రాయల పుల్లయ్య, పొట్లపల్లి శేషగిరిరావు, తనికెళ్ల ఎంపీటీసీ గుండ్ల కోటేశ్వరరావు, అజ్మీర అశోక్, మద్దిని ఆదినారాయణ, యలమందల మధు, తూము అప్పారావు, వింజనీ వెంకటేశ్వర్లు, నల్లమోతు లక్ష్మయ్య, కొనకంచి మోషే, అడపా మధుసూదన్ రావు, వింజనీ రమేష్, మేడ వెంకటేశ్వర్లు, భోగిన్ని రాంబాబు, మోతుకూరి రామారావు, కోసూరి నాగ సైదులు, పొట్లపల్లి హుస్సేన్, పెరిక రామారావు, చింతమల్ల చంద్రశేఖర్, తేజ, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.
'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.